విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 13, మార్చి 2024 — 8 పేజీలు

ఎలెక్టోరల్ బాండ్లపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు

విశాలాంధ్ర -మదనపల్లి : సిపిఐ మదనపల్లి నియోజకవర్గ ముఖ్యుల సమావేశం స్థానిక ఎస్టియు కార్యాలయంలో నిర్వహించురు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ ఎలెక్టోరల్ బాండ్లు రద్దుచేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. 2017,18 ఆర్థిక సంవత్సరంలో బిజెపి తీసుకొచ్చిందని,ఈ ఎలెక్టోరల్ బాండ్ విధానం రాజ్యాంగ విరుద్ధమని, ఈ విధానం వల్ల ఆర్థిక వ్యవస్థకు నష్టం జరుగుతుం దని, ఎలెక్టోరల్ బాండ్ వల్ల ఏ రాజకయపార్టీకి ఎవరు విరాళం ఇచ్చారు అనే వివరాలు తెలియదని,ఈ బాండ్లు కొన్నవారికి ప్రభుత్వాని కి కట్టే పన్నులో కూడా రాయతి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశ ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తూ తమ పార్టీకి ఆర్థిక ప్రయోజనం చేకూర్చు తుందని అన్నారు.దేశంలో ఉన్న వ్యాపారవేత్తలు, మతవాదులు బిజెపి పార్టీకి కోట్ల రూపాయలు విరాళాలు ఇస్తున్నారని, అందుకు బిజెపి ప్రభుత్వం వారి పట్ల కృతజ్ఞత భావం చూపుతుందని, -2లో

బ్యాంకర్లు వార్షిక రుణ ప్రణాళిక

లక్ష్యాలను అధిగమించాలి

- జిల్లా ఆర్థిక ప్రగతికి విరివిగా రుణాలు ఇవ్వాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో జిల్లా వార్షిక ప్రణాళికలను అధిగమించాలని... జిల్లా ఆర్థిక ప్రగతికి విరివిగా రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ అధ్యక్షతన బ్యాంకర్లతో జిల్లా సంప్రదింపుల కమిటీ(డిసిసి)మరియు జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డిఎల్ఆర్సి)సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023- 24 ఆర్థిక సంవత్సరంలో మూడవ త్రైమాసికం డిసెంబర్ 31 నాటికి బ్యాంకులు సాధించిన ప్రగతిపై జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పి.వెంకటేశ్వర రెడ్డి కలెక్టరుకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రాధాన్యత రంగాలు మరియు ప్రభుత్వ పథకాల రుణాల మంజూరులో బ్యాంకర్లు తమ లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలన్నారు. 2023-24 వార్షిక రుణ ప్రణాళికలో డిసెంబర్ 31 మూడవ త్రైమాసికం చివరినాటికి జిల్లాలో మొత్తంగా రూ.8636 కోట్లు లక్ష్యం కాగా, రూ. 10869 కోట్ల రుణాలు అందించి 126 శాతం ప్రగతి సాధించడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయ రంగంలో -3లో

అదృష్టవంతులెవరు?

అందరి నోటా ఒకటే మాట..టికెట్ నాదే ! - రాజంపేట అసెంబ్లీ సీటు కోసం హోరాహోరీగా పోటీ

పోటాపోటీగా ఆశావాహులు అధినేతలతో మంతనాలు చేస్తున్న వైనం

అధికారిక ప్రకటన కోసం ఉత్కంఠంగా ఎదురుచూపు - వేడెక్కుతున్న రాజంపేట రాజకీయం.!



విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర రాజకీయాలనే శాసించే అన్నమయ్య జిల్లా పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట రాజకీయం రసవత్తరంగా మారుతోంది. మరో 40 రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పది మంది ఎక్కడ చేరినా ఒకటే చర్చ వైసీపీ, టీడీపీల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థుల ఎవరు పోటీ చేస్తున్నారు అని ఒకటే చర్చ. అధికార పార్టీ వైసీపీ నుంచి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి పేరును ప్రకటించడంతో ఆయన అనుచర వర్గం నియోజకవర్గంలో జోరుగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.అలాగే ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ నుంచి ఎవరు పోటీ చేస్తారో అర్థం కాని పరిస్థితుల్లో క్యాడర్ అయోమయానికి గురవుతోంది. ఇన్చార్జిగా ఉన్నటువంటి బత్యాల చంగల్ రాయుడు పోటీలో ఉన్నప్పటికి టికెట్ తనకే వస్తుందని గట్టి ధీమాలో ఉన్నట్లు ఆయన అనుచర వర్గం పేర్కొంటున్నారు. వీరితోపాటు అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు కూడా టికెట్ రేసులో ఉన్నారు. పొత్తులో భాగంగా జనసేనకు సీటు కేటాయిస్తే టికెట్ తమకే వచ్చే అవకాశం ఉందని యల్లటూరు శ్రీనివాసరాజు, అతికారి దినేష్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

రాజంపేట రాజకీయం రసవత్తం:నియోజకవర్గంలో ఒక్కటే చర్చ టిడిపి నుంచి ఎవరూ వైసీపీ నుంచి ఎవరూ పోటీ చేస్తారని పది మంది ఏక్కడ చేరినా ఒక్కటే చర్చ. కానీ వైసీపీ నుంచి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పేరును ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారికంగా ప్రకటించడంతో నియోజకవర్గంలో జోరుగా ప్రచార కార్యక్రమాలలో దూసుకుపోవడంతో ప్రజలలో ఒక అవగహనా ఏర్పడింది. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా బత్యాల చెంగల్రాయుడు ఉన్నారు. 2019 ఎన్నికల్లో -3లో

జగన్ ఓటమిని పరోక్షంగా అంగీకరించినట్టేనా?

అసంపూర్తి పనుల ప్రారంభోత్సవాలకు అదే అర్థం- ప్రజలను మభ్యపెట్టేందుకే వైనాట్ 175

సిద్ధం సభలో జనమంతా గ్రాఫిక్స్- శంకర్‌రెడ్డి బయటకు వస్తే కాంతారావు సినిమా చూపిస్తాం: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో సోమవారం ముఖ్యమంత్రి హడావిడిగా ప్రారంభించడం చూస్తే రాబోవు ఎన్నికల్లో జగన్ ఓటమిని పరోక్షంగా అంగీకరించనట్టుగా అర్థమవుతోందని టీడీపీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవి పేర్కొన్నారు. అసంపూర్తి పనుల ప్రారంభోత్సవానికి అదే అర్థంచెబుతోందన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు జగన్ వైనాట్ 175 మాట చీటికి మాటికి నుచ్చరిస్తున్నారన్నారు. ఇక సిద్ధం సభలకు వచ్చే జనానాన్ని చూస్తే అంతా గ్రాఫిక్స్ అని స్పష్టమవుతోందన్నారు. రాగల ఎన్నికలల్లో పరాభవం వెంటాడుతున్నా జగన్ మాత్రం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారంటూ జగన్ తీరుపై నిప్పులు చెరిగారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు చాలా వరకు పూర్తికాలేదన్నారు. అయితే ఈ నెలలో ఎన్నికల కోడ్ వస్తున్నందున ఇక తదుపరి తనకు ప్రారంభించే అవకాశం రాదని భావించిన జగన్ హడావిడిగా పూర్తయినా పూర్తికాకపోయినా ప్రారంభించారని తెలిపారు. దీన్ని బట్టి చూస్తే రాబోవు ఎన్నికల్లో జగన్‌కు ఓటమి తప్పదని తేలిపోయిందని, అందుకే ఆగమేఘాల మీద పనులు అసంపూర్తిగా ఉన్నా వాటిని ప్రారంభించారని ఎద్దేవా చేశారు. వైద్యకళాశాలకు కేంద్రం అనుమతించిందా లేదా అన్నది తమ ప్రశ్న అన్నారు. అయితే ఎలాంటి అనుమతి లేనప్పుడు ప్రారంభించడం ఎంత వరకు సబబని ఆయన ప్రశ్నించారు. సిద్ధం సభలు చూస్తే జనంరాకపోయినా తనకున్న మాయాజాలంతో గ్రాఫిక్స్ రూపంలో ఆయన దినపత్రిలో ప్రచురించుకోవడం ఇంతకు మించిన దౌర్భాగ్యం మరొకటిలేదన్నారు. ఇక వివేకా హత్య కేసులో శంకర్‌రెడ్డి బెయిల్‌పై బయటకు వస్తున్నాడన్న విషయం తమకు తెలిసిందని, దీంతో తనకు కూడా పూనకం వచ్చినట్లు ఉందన్నారు. బయటకు వస్తే తమకు ఎలాంటి భయంలేదని, కాంతారావు సినిమా తరహాలో తాము కూడా సత్తా చూపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. విలేకరుల సమావేశంలో పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు మా బాషా తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక మన కడప

రూ.6 కోట్లతో హిందూ ముస్లిం క్రైస్తవ మోడల్ స్మశాన వాటిక ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి జరుగుతోందని అందుకు నిదర్శనమే ఈ హిందూ ముస్లిం క్రైస్తవ స్మశాన వాటికని, మత సామరస్యానికి ప్రతీక మన కడప నగరం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో హిందూ ముస్లిం క్రైస్తవ స్మశాన వాటిక లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డి ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు ఎంతో మంచి రోజు అని ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్రమైన రంజాన్ ఉపవాస మాసం ప్రారంభ మొదటి రోజని, క్రైస్తవులకు కూడా త్వరలోనే ఉన్నదని వారు కూడా 40 రోజుల పాటు ఉపవాసాలు ఉండడం జరుగుతుందని అన్నారు. మతసామరస్యానికి ప్రత్యేకత ఈ హిందూ ముస్లిం క్రైస్తవ మోడల్ స్మశాన వాటికాని అన్నారు. ఈ భూలోకంలో -2లో

శంకర్ మృతిపై ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర-గాలివీడు: ఉపాధ్యాయ నాయకుడు శంకర్ మృతి పట్ల రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. గాలివీడు మండలం గోపనపల్లె గ్రామానికి చెందిన వైస్సార్ టిఎఫ్ మండల అధ్యక్షుడు శంకర్ అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు.సమాచారం అందుకున్న ఎమ్మెల్యే మంగళవారం గోపనపల్లెలో శంకర్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, మండల మైనార్టీ నాయకులు ఖాదర్ మొద్దీన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషన్ రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అభినందన సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉమ్మడి కడప జిల్లా తాలూకా ఆఫీస్ బేరర్స్ , సిటీ ఆఫీస్ బేరర్స్ అండ్ వుమెన్ వింగ్ జిల్లా ,సిటీ ఆఫీస్ బేరర్స్ జిల్లా లోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్స్, జేఏసీ ప్రెసిడెంట్ సెక్రటరీ, అండ్ ఔట్సోర్సింగ్ అండ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్.అందరూ ఉద్యోగ మిత్రులందరూ తెలియజేయడమేమ నగా, మన జేఏసీ చైర్మన్, ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షు లు కర్నాటి వెంకట శివారెడ్డి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సి.హెచ్ .పురుషోత్తమ నాయుడు అభినందన సభ , కడప నందు ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం ఉదయం ఇరిగేషన్ కాంపౌండ్ నుండి ర్యాలీగా బయలుదేరి, కోటిరెడ్డి సర్కిల్ యూటర్న్, సంధ్య సర్కిల్, రైతు బజారు మీదుగా జడ్పీ మీటింగ్ హాలుకు చేరుకుని జడ్పీ మీటింగ్ హాలు నందు సన్మాన సభ నిర్వహించడం జరుగుతుంది, కావున కడప జిల్లా నుండి ప్రతి ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక పెన్షనిసర్లు, కాంట్రాక్టు, ఉద్యోగులు, కార్మికులు తప్పక హాజరై సభను జయప్రదం చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాము కడప జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి డి. రవికుమార్ మరియు పంచాయతీ రాజ్ మినిస్ట్రీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ నాగిరెడ్డి తెలియజేశారు.

మాధవి రెడ్డికి ప్రజల్లో అపూర్వ స్పందన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడపనగరంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాదవి రెడ్డి కి నిరంతరం ప్రజల్లోతిరుగుతూ వారి కష్టసుఖాలు తెలుసుకొంటున్నారని ఆమెకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మధ్య తరగతి ప్రజలకు అందుతున్న వృద్ధప్య పెన్షండ్లు రేషన్ కార్డులను కరెంటుబిల్లులసాకుతో తొలగించి మాకడుపు కొతకుగురిచేస్తున్నారని మాదవి రెడ్డికి ప్రజలు తెలపడంద్వారా ఆమె స్పందిస్తు అన్నిరంగాలలోప్రజలను జగన్ దగాచేస్తూపాలన సాగిస్తున్నారని టీడీపి అది కారంలోకి రాగానే తొలగించిన సంగ్షేమ పద కాలన్ని పునరుదిస్తమని తెలపడంద్వారా మాద విరెడ్డి పట్లప్రజల్లో నమ్మకంకలిగిందని అన్నారు. తెలుగుదేశంపార్టీ విజయానికి ప్రతీకగా మాదవి నిలిచింది అని అన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చెందితే నన్ను పూర్తిగ మరిచిపోతారని నిత్యం రాష్ట్రంలోని ప్రజలు ఏదో ఒక రకంగ సమస్యలతో బాధపడుతుంటే నన్ను మరచిపోరని జగన్మోహన్ రెడ్డి ఆలోచన విధానమని అన్నారు ఆవిధంగా రాక్షస ఆనందం పొందుతూ పాలనసాగిస్తున్నరనిఅన్నారు. మాదవిరెడ్డి నగరంలో ప్రచారం చేస్తూ ప్రజలల్లో విశ్వాసంగల నాయకురాలిగానిలవడం తెలుగుదేశం పార్టీకి మనోదర్యన్నిఇచ్చిందని పేర్కొన్నారు. నగరంలో నిరుద్యోగ సమస్య యువతకు ఉపాధి అవకాశాలు పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రజలపై పన్నులబారం మహిళలకు ఆర్థిక స్వావలంబన మొదలగు అదివృద్ధి ఫలాలు చెందాలంటే టీడీపీనిఆదరించాలని మాదవిరెడ్డిని గెలిపించి నారాచంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయలని బాలదాసు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు నాయుడు పాలన కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.

పేదల సంక్షేమానికి సూపర్ సిక్స్ పథకాలు:టీడీపీ

విశాలాంధ్ర-అట్లూరు : పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేందుకు తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ఎన్నికల మేని ఫెస్టోలో పొందుపరచడం జరిగిందనిబద్వేల్ మాజీ శాసనసభ్యులు విజయమ్మ తనయుడు యువ నాయకుడు రితీష్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న లు అన్నారు. మండలంలోని అట్లూరు గ్రామ పంచాయతీలో ని మెయిన్ విలేజ్ ,ఎస్సీ ,ఎస్టీ ,బీసీ కాలనీలలో ప్రజా ఆశీర్వాద యాత్ర బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. అనంతరం వైసిపి వరికుంట సర్పంచ్ రమణ కు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరు పార్టీ ప్రచురిం చిన కరపత్రాల్లోని అంశాల ను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓట్లు వేయాలని వినతి చేస్తున్నారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర విలేఖరి చరవాణిలో అడిగిన పలు ప్రశ్నలకు రితీష్ రెడ్డి సూటిగా సమాధానాలు ఇచ్చారు. ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి ఛాన్స్ అన్నారు. వందల కోట్లు ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగంతోనే సిద్ధం-సభలు పెడుతున్నారని, ప్రయాణికుల్ని ఇబ్బం దులకు గురి చేస్తూ ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ యజమా న్యులను బెదిరించి బలవంతంగా బస్సుల్ని లాక్కొని జనాల్ని మేదరమెట్ల సిద్ధం సభకు తరలించారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ మండలంలోని అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చేవరకు భూపోరాటం కొనసాగుతుందని పేదల ఇంటి స్థలాల కోసం బుధవారం బద్వేల్ ఆర్డీవో కార్యాల యం ముందు జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్,జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ పిలుపునిచ్చారు, మంగళవారం నాడు బద్వేల్ మండలం సి కొత్తపల్లి రెవెన్యూ పొలంలో కొనసాగుతున్న భూపోరాటాన్ని వ్యకాస జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ పరిశీలించారు, అనంతరం పేదలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన పేదవాడు జానడు జాగా కోసం పోరాటం చేయవలసి వస్తుందంటే ఇది పాలకుల పరిపాలనకు నిదర్శనమని వారు విమర్శించారు. బద్వేల్ మండలంలో వందలాదిమంది ఇంటి స్థలం లేని పేదలు బాడుగ ఇండ్లలో జీవిస్తున్నారని పట్టణానికి సమీపంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టణాని కి దూరంగ జగనన్న కాలనీల పేరుతో పేదలను అక్కడికి తరమటం దుర్మార్గమని పేదలకు దక్కాల్సిన భూములను భూకబ్జా దారులకు కట్టబెట్టడం కోసమే భూకబ్జా దారులు ప్రభుత్వ అధికారులు కుమ్మక్కయ్యారని వారు ఆరోపించారు, మండలంలోని అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేసే వరకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న భూపోరాటం కొనసాగు తుందని అధికారులు నిష్పక్షపాతంగ వ్యవహరించి పేదలందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని దీని కోసం బుధవారం బద్వేల్ ఆర్డీవో కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహాధర్నాకార్యక్రమాన్ని నిర్వహించను న్నామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల నాయ కులు రమణ, ఓబులేసు రాంబాబు,రామసుబ్బ మ్మ దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీల సంక్షేమం టీడీపీతో సాధ్యం: చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: ముస్లిం మైనారిటీ సంక్షేమమే టిడిపి ప్రభుత్వ లక్ష్యం అని రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. ఆయన మాట్లాడుతూ నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర,సోదరీమ ణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలు, ప్రార్థనలు క్రమశిక్షణ పాటిస్తారని పెద్ద ఎత్తున పేదలకు జకావత్,ఫిత్రా పేరుతో దాన ధర్మాలు చేస్తారని ఈసందర్భంగా ఆయన జగన్ మోహన్ రాజు గుర్తు చేశారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇస్తుందని ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో అల్లా దీవెనలతో రంజాన్ మాసం వేడుకలు జరుపుకోవా లని, ఆయన ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం,దైవ ప్రార్థనలు క్రమశిక్షణ తో కూడిన జీవనశైలిని ఆధ్యాత్మికతను పెంపొందిస్తుం దన్నా రు. మానవ సేవ చేయాలనే సందే శాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని ఈసంద ర్భంగా జగన్ మోహన్ రాజు గుర్తు చేశారు.వైసీపీ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమాని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని,వారి సంక్షేమం అభ్యున్నతి కోసం గత తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసిం దన్నారు. రంజాన్ పండుగను ప్రతి ఒక్క ముస్లిం మైనారిటీలు సంతోషంగా జరుపుకోవాలని ఉచితంగా రంజాన్ తోఫా కానుకలు అందించామని, అంతే కాకుండా వారి సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేశామని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.

మేడ రఘునాథ్ రెడ్డిని సత్కరించిన వైసిపి నేతలు

విశాలాంధ్ర-సిద్ధవటం : రాజ్యసభ సభ్యుని గా ఎన్నికైన రాజంపేట శాసనసభ్యులు మేడ వెంకట మల్లికార్జున రెడ్డి సోదరుడు మేడ రఘునాథ్ రెడ్డిని ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం సమర్పించిన పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధిష్టాన వర్గం మేడ కుటుంబానికి గుర్తించి రాజ్యసభ పదవి ఇవ్వడం చాలా సంతోషకరమని కార్యకర్తల్లో నూతన ఉత్సాహం ఏర్పడిందని వైసిపి గెలుపు కోసం ప్రతి ఒక్కరు తోడ్పడాలని తెలియజేశారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర -బద్వేల్ : వ్యవసాయ డివిజన్ పరిధిలో మంగళవారం నెల్లూరు రోడ్ గల పి.సి.ఎన్ అగ్రోస్ అనే పురుగు మందులు మరియు విత్తన డీలర్ షాప్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. విత్తనాల, పురుగు మందులు నిల్వలు, అమ్మకపు ధర, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, ఇన్వాయిస్, ధరల బోర్డ్ మొదలైన వాటిని క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. నాణ్యమైన పురుగు మందులు, విత్తనాలు రైతులకు గరిష్ట అమ్మకపు ధరలకు మించ కుండా అమ్మాలి. గడువు ముగిసిన పురుగు మందులు అమ్మరాదు. కొన్న ఉత్పాద కాలకు తప్పని సరి గ రశీదులు ఇవ్వాలి..

నిత్య అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో నిర్వహించే శాశ్వత నిత్య అన్నదాన పథకానికి అనంతపురం నగరం మారుతీనగర్కు చెందిన కడపల్లి శేష, ఆయన సతీమణి శ్రుతి కుటుంబ సభ్యులు విరాళం ప్రకటించారు. ఆ మేరకు రూ. 1,01,116లు మొత్తాన్ని మంగళవారం గండిక్షేత్రంలో ఆలయ ఇన్స్పెక్టరు రవిచంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు అర్చకులు కేసరి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్శనం చేయించి తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటం, శేష వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఈవో ముకుందరెడ్డి, చైర్మన్ కావలి కృష్ణతేజ తదితరులు పాల్గొన్నారు.

... ప్రతీక మన కడప

(మొదటి పేజీ తరువాయి) అందరూ సమానమేనని, పై లోకానికి వెళ్లిన అక్కడ కూడా సమానమేనని కడప యొక్క గొప్పదనం అని, దీనిని నిదర్శంగా ఎక్కడైనా మనమందరం చెప్పుకోవచ్చునన్నారు. ఈ మోడల్ స్మశాన వాటిక ఏర్పాట్లు లో ఎంపీ అవినాష్ రెడ్డి సహాయ సహకారాలు ఉన్నాయని అన్నారు. తొలుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాషా, నగర మేయర్ కే సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డిలు హిందూ ముస్లిం క్రైస్తవ మోడల్ స్మశాన వాటికల శిలాఫలకాలను ఆవిష్కరించి, ప్రార్థనలు జరిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం క్రైస్తవ మత పెద్దలు, మున్సిపల్ అధికారులు సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

..సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తాం

(మొదటి పేజీ తరువాయి)అందులో భాగంగానే కార్మిక చట్టాలను రద్దు చేయడం, వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చారని,370 ఆర్టికల్ రద్దు చేశారని అన్నారు. ఎస్ బి ఐ ఎలెక్టోరల్ బాండ్ వివరాలు బయట పెడితే 90 శాంతికి పైగా బిజెపి బాండ్లు ఉంటాయని, అందులో బ్యాంకులు మోసం చేసిన వారు, మతవాదులు, ఉంటారని అన్నారు. ఎస్ బి ఐ వెంటనే బాండ్ల కొనుగోలు దారులు వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రతి నిర్ణయం వెనుక కార్పొరేట్ ప్రయోజనాలు లేదా వారి రాజకీ య ప్రయోజనాల తప్ప ప్రజల ప్రయోజనాలు దాగి ఉంటాయని అన్నారు. సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు వల్ల దేశంలో ప్రజాస్వామ్యం పట్ల నమ్మ కం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణప్ప, సాంబ,కె మురళి, తిరుమల,సూరి,మాధవ్,దేవ పాల్గొన్నారు.

జోరుగా ప్రజా ఆశీర్వాద యాత్ర

విశాలాంధ్ర - బద్వేలు : మునిసిపాలిటీ పరిధిలో మంగళవారం ఆంజనేయనగర్ లో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ని ప్రజలకు వివరిస్తూ, బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన యువనేత రితేష్ రెడ్డి. ఇంటింటి ప్రచారంలో భాగంగా యువనేత రితేష్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న ప్రజలు వారి ఇబ్బందులను, సమస్యలను, (డ్రైనేజీ సమస్య, నీటి సమస్య,) విన్నవించుకోగా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే మీ ప్రతీ సమస్యలను పరిష్కరిస్తామని మాట ఇచ్చిన యువనేత రితేష్ రెడ్డి అభ్యర్థి బొజ్జా రోశన్న. ప్రచారంలో యువనేత రితేష్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు,పాల్గొన్నారు.

14న జరిగే కిసాన్ మజ్దూర్ బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణం కడప రోడ్డులోని ఆకుల కాంప్లెక్స్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం ఢిల్లీ నగరాన్ని నాలుగు వైపుల చుట్టుముట్టి సంవత్సరకాలం పైబడి పోరాటం కొనసాగించి 700 మందికి పైగా రైతులు ఈ పోరాటంలో ప్రాణాలను సైతం త్యాగం చేశారని ఈ పోరాట పటిమకు దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి పోరాటాన్ని విరమింప చేయడం జరిగింది. పోరాట విరమణ జరిగి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి వరకు అధికారికంగా మూడు నల్ల చట్టాలను రద్దు చేయకపోవడం దుర్మార్గ కరమని ఆయన తెలియజేశారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 14న న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరుగు భారీ బహిరంగ సభను అదేవిధంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర కేంద్రాలలో మరియు జిల్లా కేంద్రాలలో మరియు నియోజకవర్గ కేంద్రాలలో జరుగు పాదయాత్రలను జయప్రదం చేయాలని కోరారు.కడప జిల్లాలో జిల్లా కేంద్రంలోనూ మరియు నియోజకవర్గ కేంద్రాలలో జరుగు పాదయాత్రలను మరియు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ పిలుపునిచ్చారు.

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులకు రంజాన్ మాస ప్రారంభోత్సవ శుభాకాంక్షలను స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్.వి.రమణ తెలిపారు. నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన శుభ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ ఆవిర్భవించిన రంజాన్ మాసంలోనే ముస్లిలు ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని పెద్దఎత్తున పేదలకు జకాత్, ఫిత్రా పేరుతో దానధర్మాలు చేస్తారని స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ రమణ అన్నారు. రంజాన్ మాసంలో క్రమశిక్షణ తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవప్రార్థనలు క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలన్నారు. ముస్లిం సోదరులం దరికీ రంజాన్ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ప్రశాంత వాతావరణంలో జీవించాలని తెలిపారు.

ఈశ్వరిదేవి ఆలయంలో వేలం పాటలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: జగన్మాత ఈశ్వరిదేవి ఆలయం నందు ప్రత్యేక వేలం పాటలను నేడు సాయంత్రం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈశ్వరిదేవి ఆలయ మఠాధిపతులు శ్రీ వీరశివకుమార్ స్వామి వారి పర్యవేక్షణలో భక్తుల మధ్య బహిరంగ వేలంపాటలను నిర్వహిస్తారు. 13.3.2024 నుండి 31.3.2025 వరకు 50వేల రూపాయలు నగదు రూపంగా గాని చెల్లించాలని, మరుగుదొడ్ల నిర్వహణ వసూలు చేసుకున్న హక్కునకు 30,000,00, భక్తులు సమర్పించుకున్న తలనీలాలు వసూలు చేసుకునే హక్కునకు 25,000,00, పాదరక్షలు భద్రపరుచుకునేందుకు హక్కునకు 10,000,00, అమ్మవారి చీరలు 2,000,00 వేలంపాటలో పాల్గొనేవారు డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చని అధికారి తెలిపారు.

అభివృద్ధిపై చౌకబారు ప్రకటనలు మానుకోవాలి:వైసీపీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల అభివృద్ధిపై బిటెక్ రవి చౌకబారు ప్రకటనలు మానుకోవాలని వైసీపీ నాయకులు కౌంటరిచ్చారు. స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వైసీపీ నాయకులు వృనాభరెడ్డి, వీరారెడ్డి, చంద్రమౌళి, సంపత్, అంకాలమ్మ గుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, బలిజ సంఘం అధ్యక్షుడు ప్రసాద్, సోపాల వరాలు మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కళ్లకుగట్టినట్లు కనిపిస్తుంటే బిటెక్ రవికి కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. వైద్యరంగానికి ఆసుపత్రిలో ఉండాల్సిన సదుపాయాలను ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారన్నారు. వైద్యశాల కాదని కేవలం ఆక్సిటి ఆసుపత్రిని మాత్రమే జగన్ ప్రారంభించిన విషయం బిటెక్ రవికి తెలియకపోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శన మన్నారు. ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబరులో వైద్య కళాశాల ప్రారంభమవుతుం దన్నారు. అందుకు మెడికల్ కళాశాలకు సంబంధం చి సంబంధించిన నర్సింగ్ కళాశాల తదితర వాటిని సిద్ధంచేశారన్నారు. ఢిల్లీ నుంచి నేషనల్ కౌన్సిల్ వారు వచ్చి వైద్యకళాలను పరిశీలించిన అనంతరం ధ్రువీకరణ చేస్తారన్నారు. బిటెక్ రవి అడ్డగోలు విమర్శలు చేయడం కంటే ఈ విషయం ముందు తెలుసుకోవాలన్నారు. టీడీపీ వాళ్లని తాము ఎన్నడూ పెద్ద నాయకులుగా భావించలేదన్నారు. ప్రజలకు చేయాల్సింది మాత్రం చేశామన్నారు. సింహాద్రిపురం బిటెక్ రవి సొంత మండలంలో జలకళ ద్వారా బోర్లు వేయించా మన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఏమిచేశారో చెప్పాల ని వారు డిమాండ్ చేశారు. ఉపాధిహామీ ద్వారా నీరుచెట్టు పథకం కింత ఎంత అవినీతి జరిగిందో ప్రజలకు తెలుసు అన్నారు. ఈ పథకం కింద రూ.18కోట్లు పక్కదారి మళ్లించారా లేదా అన్న విషయం బిటెక్ రవి చెప్పాలన్నారు. దేవిరెడ్డి శంకర్‌రెడ్డి బయటకు వస్తే రాజకీయం రంజుగా ఉంటుందన్నారని, ఎన్నికలు దగ్గరపడే కొద్దీ రంజుగానే ఉంటుం దన్నా రు. అసంపూర్తిగా పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారంటూన్నారని కానీ ఏ ప్రదేశానికి వెళ్లినా పూర్తిస్థాయిలో పనులు పూర్తయినట్లు తాము నిరూపిస్తామన్నారు. ఇందుకు బిటెక్ రవి సిద్ధమేనా అంటూ మరోసారి చాలెంజ్ విసిరారు. కావున ఇకమీదట బిటెక్ రవి అడ్డగోలు రాజకీయాలు, అసంబద్ధ విమర్శలు మానుకోవాలని హితవు పలికారు.

..లక్ష్యాలను అధిగమించాలి

(మొదటి పేజీ తరువాయి) రూ.6422 కోట్లు లక్ష్యం కాగా... రూ.7662 కోట్ల మేర రైతులకు రుణాలు అందించి 119శాతం, ప్రాధాన్యతా రంగంలో రూ.7633 కోట్లు లక్ష్యం కాగా... రూ.8853కోట్ల మేర రుణాలు అందించి 116 శాతం ప్రగతి సాధించడమైనదన్నారు. అలాగే ప్రధానమంత్రి ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ లో భాగంగా 919 యూనిట్లకు లక్ష్యాన్ని మించి రూ.15.39కోట్ల మేర రుణాలు అందించారన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మరియు ప్రోత్సహించడం కొరకు మూడవ త్రైమాసికం నాటికి 21686 సూక్ష్మ చిన్న మధ్య తరహా యూనిట్లకు రూ.946 కోట్లు రుణాలు అందించారని పేర్కొన్నారు. అలాగే ఇతర ప్రాధాన్యత రంగంలో 13090 యూనిట్లకు రూ.244.67 కోట్లు, డిఆర్డిఏ మెప్మా శాఖల ఆధ్వర్యంలో గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని 13069 మహిళా సంఘాలకు రూ.1,191.83 కోట్లు రుణాలు అందించడం జరిగిందన్నారు. మూడవ త్రైమాసికం ముగిసే నాటికి లక్ష్యాలను మించి రుణాలు అందించడం పై బ్యాంకర్లను కలెక్టర్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు బ్యాంకర్లు తమ వంతు తోడ్పాటు అందించి అధికంగా రుణాలు ఇవ్వాలన్నారు. వీధుల్లో చిరు వ్యాపారులు, చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి పెట్టుబడి కింద బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే వ్యవసాయంలో ఆరుగాలం శ్రమిస్తున్న కౌలు రైతులకు కూడా విరివిగా రుణాలు అందించి ఆదుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకర్లతో కలిసి 2024-25 పొటెన్షియల్ క్రెడిట్ ప్లాన్ ను కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ లీడ్ మేనేజర్ పి వెంకటేశ్వర రెడ్డి, ఎస్బిఐ, యూనియన్, సప్తగిరి బ్యాంక్ ఆర్ఎంలు కే.ఎస్.ఎస్ శర్మ, బి. భాస్కర్, జీఎంవి. ప్రసాద్, నాబార్డ్ ఏజీఎం విజయ్ విహారి, వివిధ బ్యాంకర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అదృష్టవంతులెవరు?

(మొదటి పేజీ తరువాయి) టిడిపి తరపున పోటీ చేసి ఓడిపోయారు. పార్టీ అధికారంలోకి రాకపోయినప్పటికీ నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. రానున్న ఎన్నికలకు ఆయన కూడా రాజంపేట టిడిపి టికెట్ ఆశిస్తూ తమకే వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వీరితోపాటు పార్లమెంట్ అధ్యక్షుడిగా ఉన్నటువంటి చమర్తి జగన్మోహన్ రాజు కూడా రాజంపేట టికెట్ తనకే వస్తుందని గట్టి ధీమాతో ఉన్నారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టక ముందు నుండి నియోజకవర్గంలో తనదైన శైలిలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉన్నారు. ఇటువంటి నేపథ్యంలో టిడిపి అధిష్టానం రాజంపేట సీటుకు తమ అభ్యర్థులను కేటాయిస్తుందా లేదా పొత్తుల్లో భాగంగా జనసేన, బిజెపికి కేటాయిస్తుందా అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. జనసేన పార్టీ సమన్వయ కర్తగా ఉన్న అతికారి దినేష్, ఎల్లటూరు శ్రీనివాసరాజు టిక్కెట్ తమకే వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

సీటు కోసం హోరాహోరీగా పోటీ..!: తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ టిక్కెట్ కోసం నలుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. వీరిలో టిడిపి తరపున బలిజ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ, ఇంచార్జ్ బత్యాల చెంగల్ రాయుడు, క్షత్రియ వర్గానికి చెందిన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పోలి సుబ్బారెడ్డి, మేడా విజయ శేఖర్ రెడ్డి, జనసేన పార్టీ తరపున నియోజకవర్గ సమన్వయకర్త అతిగారి దినేష్, యల్లటూరు శ్రీనివాసరాజు లు రాజంపేట అసెంబ్లీ సీటు కోసం హోరాహోరీగా అది నేతలతో ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. టికెట్ ఆశిస్తున్న ఆశావాహులందరూ మా సామాజిక వర్గానికి ఓట్లు అధికంగా ఉన్నాయని, టికెట్ తమకే కేటాయిస్తే రాజంపేటలో జండా ఎగరవేస్తామని అధిష్టానాన్ని మెప్పిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

ఈసారైనా క్షత్రియుల కళ నెరవేరేనా.!: రాజంపేట నియోజకవర్గంలో క్షత్రియులు అధిక శాతం ఉన్నారు. తొలి నుంచి రాజంపేట సీటును తెలుగుదేశం పార్టీ రెండు వర్గాలకే ఇస్తూ వచ్చింది. ఈసారి క్షత్రియులు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి అధిష్టానం క్షత్రియులకు టిక్కెట్ ఇస్తే తమ పేరును పరిశీలించాలని, పోటీ చేసేందుకు తాము అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నట్లు ఆశావాహులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో వారి కళ నెరవేరుతుందో లేదో వేచి చూడాల్సిందే.

చిన్నగొల్లపల్లెకు తాగునీటి బోరు వేయండి

విశాలాంధ్ర - సుండుపల్లె : చిన్నగొల్లపల్లె రాజంపేట నియోజకవర్గం వైసీపీ నాయకులు అజయ్ రెడ్డి సహాయక సహారాలతో నా గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్యను తీరుస్తా. చిన్నగొల్లపల్లె సర్పంచ్ రామా జయచంద్ర పేర్కొన్నారు ప్రజలకు నీటి సమస్య కొరతను తీర్చడానికి సాయశక్తుల కృషి చేస్తున్న నీటి సమస్య తీరలేదని సర్పంచ్ జయచంద్ర తెలిపారు వైసీపీ నాయకులు అజయ్ రెడ్డి దృష్టికి తెలపగానే వెంటనే స్పందించి మంగళవారం త్రాగునీటితో తీవ్ర ఇబందులు పడుతున్నామనిచెప్పిన వెంటనే పల్లెకు బోర్ వేసుకోమని ఆదేశించారని రెండు కిలోమీటర్ల దూరంలో బోర్ వేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు గ్రామ ప్రజలు వైసీపీ నాయకులు యర్రరెడ్డి అజయ్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

సీఏఏ అమలును నిలిపివేయాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సిఏఏ చట్టాన్ని వెంటనే నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అన్వర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ నీతితో దేశ ప్రజలను పక్కదోవ పట్టిస్తూ! దేశవ్యాప్తంగా అమలు వద్దని నిరసనల ద్వారా, దాదాపు 100 మంది జైలు పాలైన ఈ నల్ల చట్టాన్ని, అమలులోకి తీసుకురా వద్దని ప్రతిపక్షాలు చెప్పిన, అవేమీ పట్టించు కోకుండా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, బిజెపి ప్రభుత్వం తన నిరంకుశ వైఖరితో మళ్లీ సిఏఏ ను తెరపైకి తీసుకువచ్చి మత వైశ్యామ్యాలను రెచ్చగొడుతుందని ఆయన దుయబట్టారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న వైఖరి పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, దాని అహంకారపూరితమైన ధోరణికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని ఆయన పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీ వర్గానికి వ్యతిరేకంగా ఉన్న ఈ చట్టాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

బహిరంగ ప్రకటన

మా కక్షిదారురాలు కడప సిటి సున్నపురాళ్లపల్లె డోర్ నెంబర్ 1/184 నివాసి లేట్ పేర్నపాటి సుబ్బరాయుడుఆచారి కుమార్తె పి.సుజాత 27-11-2009 తేదిన పై అడ్రస్‌లో గల పేర్నపాటి సుబ్బరాయుడు (లేట్) ఆచారి భార్యపై భాగ్యమ్మగారి నుండి షెడ్యూలు ఇంటిని దాన సెటిల్‌మెంట్ నెం. 435/2007కు ఒరిజినల్ ఇటీవల దారి పోయినది. ఎవరికైన లభించి ఉండిన, నాకక్షిదారురాలుకు గాని, నాకుగాని తెలుప వలెను. షెడ్యూలు కడప డిస్ట్రిక్ట్, కడప సబ్‌డివిజన్, కడప మునిసిపల్ ఏరియాలో చేరిన 1వ వార్డు సున్నపురాళ్లపల్లెలో పొడవు జాగా ప్రస్తుతం డోర్‌నెంబరు 1/184 ఇల్లు, పై ఎ.0.01 సెంటు హద్దులు. ఇది వరలో పి. బ్రహ్మయ్య ఆచారి విక్రయించిన జాగా పడమర: కట్టా పుల్లమ్మ ఇల్లు, ఉత్తరం పెద్దబాట్టి కొండమ్మ ఇల్లు, దక్షిణం: రోడ్డు , కడప.

ఎస్.ఎం.డి. ఫిరోజ్,
అడ్వకేట్, సెల్: 7569431416

వాలంటీర్లు ప్రజలకు నిజమైన సేవకులు

విశాలాంధ్ర–వీరబల్లి : మండలంలోని వాలంటీర్లు అందరికీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వాలంటీర్లు అందరూ యుద్ధ ప్రతిపాదించిన ప్రజలకు సేవలు అందించాలని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వాలంటీర్ల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థను తీసుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. నేటికీ మీ మీదనే నమ్మకం పెట్టుకొని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ వ్యవస్థను తీసుకురావడం జరిగింది అన్నారు. మీమీద ఆయన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి వాలంటీరు మీకు కేటాయించిన 50 కుటుంబాల ప్రజలకు సేవలందించాలని అన్నారు. ఇప్పటినుండి తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వ పథకాలను గురించి వివరించడమే కాకుండా ప్రభుత్వము నుండి ఎంత లబ్ధి పొందింది కూడా వారికి గుర్తు చేయాలన్నారు. ఎన్నికల సమరం దగ్గర కావడంతో యుద్ధ ప్రాతిపదికన యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. ప్రతి వాలంటీరు ఒక సైనికుడిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రారెడ్డి, ఒంగిమల్ల వైసీపీ నాయకులు జయ చంద్ర రెడ్డి, రవి, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది కార్యదర్శులు పాల్గొన్నారు.

నిజనిజాలు తెలుసుకొని మాట్లాడాలి

మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారు రెడ్డి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఎమ్మెల్యే రాచమల్లుపై నిజనిజాలు తెలుసుకొని మాట్లాడాలని మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారు రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వరద చేసిన ఆరోపణలను ఖండించారు. మున్సిపల్ జీతం తీసుకుంటూ ఎమ్మెల్యే ఇంట్లో పనిచేస్తున్నారని మాట్లాడారని వైసిపి సోషల్ మీడియాలో పనిచేస్తున్న శివారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని వాటర్ మోటార్ల దగ్గర పనిచేస్తూనే మరోపక్క సోషల్ మీడియాలో పనిచేస్తున్నారని ఇది తెలుసుకోకుండా వరద మాట్లాడుతున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే నిజనిజాలు తెలుసుకోకుండా ఎవరో చెప్పిన అపద్ధపు సమాచారంతో విమర్శించడం తగదన్నారు. తాము ఎటువంటి అవినీతికి పాల్పడలేదని, ప్రజాభిమానంతోనే ఎమ్మెల్యేగా రాచమల్లు రెండుసార్లు విజయం సాధించారని ఇది గుర్తించుకోవాలన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండలం గానుగపెంట పంచాయతీ సందు వైయస్సార్ విగ్రహం దగ్గర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, అధ్యక్షులు వెంగల్‌రెడ్డి, సర్పంచ్ వీరభద్రుడు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు. ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీలను నూటికి 99 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ జగన్మోహన్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం ఎలాగైనా అధికారాన్ని దక్కించుకునేందుకు వారు చేస్తున్న ఆరోపణలు వాస్తవాలు కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను మళ్ళీ రెండోసారి సీఎంగా చేసుకోవాలని విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రంలో ఎంత అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు.

ప్రతి గడపకు అందిన జగనన్న సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి గడపకు అందాయని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 33వ వార్డులో వార్డు ఇంచార్జ్ అగ్గా రపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవిలు పాల్గొన్నారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన ఫ్యాన్ ఓటు వేసి ముఖ్యమంత్రిగా జగన్‌ను, ఎంపీగా అవినాష్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ఈ వార్డులో సంక్షేమ పథకాల ద్వారా దాదాపు 25కోట్లు నేరుగా మహిళల ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. అదే విధంగా పురపాలక సంఘం నిధుల ద్వారా రూ.50లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి జగన్ సారధ్యంలో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో మేలు జరిగి ఉంటేనే వైసీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డి, వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్: పుత్తా

విశాలాంధ్ర – వల్లూరు : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం నియోజక వర్గం ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దూల గంగన్నపల్లి ఆదినేమ్మాయిపల్లి , లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఇచ్చే సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు వెళ్లారు. సంక్షేమ పథకాలు కేరాఫ్ టిడిపితోనే అని ఆయన ప్రజలకు తెలియజేశారు. మహిళ భద్రత ఆర్థిక స్వాలంబన కోసం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ప్రతి సంవత్సరం 15 వేల రూపాయలు అందజేస్తామని భరోసా ఇచ్చారు. నిరుద్యోగ యువతకు ప్రతి నెల 3000 రూపాయలు నిరుద్యోగ భృతి అందిస్తామని తెలియజేశారు. రైతే దేశానికి వెన్నెముక అంటూ ప్రతి రైతుకు ఏటాకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, తాడి గోట్ల రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ కె. శ్రీనివాసుల రెడ్డి, చల్లా సునీల్ రెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, రామ సుబ్బారెడ్డి, సుబ్బరామిరెడ్డి, రఘునాథ్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, వెంకటసుబ్బరాయుడు, ఓబులేసు చిట్టి బాబు, సద్దాం హుస్సేన్, పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలి

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో రాక్షస పాలన పోయి చంద్రబాబు పరిపాలన రావాలని అప్పుడే రాష్ట్ర ప్రజలకు అందరికీ సమ న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి అన్నారు. బుధవారం కడప నగరం లోని 10వడివిజన్ లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ ప్రోగ్రాంలో ఇంటింట ప్రచార కార్యక్రమం పాల్గొన్న అనంతరం ఆమె మాట్లాడుతూ నగరంలో ఎక్కడ చూసినా సమస్యలు ప్రజలు చెబుతున్నారని నగరంలో రోడ్లు డ్రైనేజీ సమస్య అధికంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ సానపురెడ్డి రవిశంకర్ రెడ్డి డివిజన్ ఇంచార్జ్ పట్నం వెంకటరమణ మాజీ కార్పొరేటర్ ఆందూరి రాజగోపాల్ రెడ్డి ఆందూరి రాంప్రసాద్ రెడ్డి డివిజన్ ఇంచార్జ్ శ్రీమతి మొగిలి రామలక్ష్మమ్మ పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డికి ఘనస్వాగతం

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 11,12 వ వార్డుల్లో రవి హాల్ బేతల్ కాలనీ దగ్గర నుంచి ప్రచారం ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి వార్డు నాయకులు బాణసంచాలు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. 11, 12వ వార్డుల్లో మాజీ కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 70 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వార్డుల్లో గడపగడపకు తిరిగిన రాంప్రసాద్ రెడ్డికి వార్డులోని నాయకులు ప్రజలు జై రాంప్రసాద్ రెడ్డి,జై తెలుగుదేశం పార్టీ అంటూ నినాదాలు చేశారు.ఆయన మాట్లాడుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని రాజంపేట పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే మన రాయచోటి అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. 12వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ బీసీ నాయకుడు నారాయణ 45 రోజుల ముందు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి తన సొంత నిధులతో మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 100000/–రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆయన సతీమణి చేతికి అందజేశారు. రాబోయే కాలంలో వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదరబాషా, జాఫర్ వలి, డేవిడ్ రెడ్డి,చిట్టి,బాలురెడ్డి, మాజీ కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, మదన,మాజీ కౌన్సిలర్,వెంకటేష్, డాక్టర్ కృష్ణయ్య, రమణ, రమేష్, సురేంద్ర, ఆది చంద్రమోహన్, రాజశేఖర్ రాజు, అశోక్, కృష్ణంరాజు, రాజయ్య, షంషీర్, అర్షద, అత్తఉల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర – సుండుపల్లి : మండలంలో కేంద్రంలో రాజంపేట నియోజకవర్గ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీని స్థాపించి 13 వసంతాలు పూర్తి చేసుకుని 14వ వసంతం లోకి అడుగుపెట్టిన శుభ సందర్భంలో రాబోవు ఎన్నికల్లో భారీ మెజారిటీతో వైఎస్సార్సీపీ ని గెలిపించి మరొక్కమారు జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రషీద్,గంగరాజు, రియాజ్,యర్రపురెడ్డి రవి ప్రకాష్ రెడ్డి,శివ ప్రసాద్ రెడ్డి, బాబు రెడ్డి, మహేష్ రెడ్డి, భగీరథ రెడ్డి, రియాజ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అబాకస్ జూనియర్ లెవెల్ పోటీలలో టి.సుండుపల్లి విద్యార్థి

విశాలాంధ్ర – సుండుపల్లె : రాష్ట్ర స్థాయి లో విశ్వం ఎడ్యుటెక్ ల్యాబ్స్ హైదరాబాద్ వారు విజయవాడలో నిర్వహించిన అబాకస్ జూనియర్ లెవెల్ పోటీలలో టి సుండుపల్లి చైతన్య పాఠశాలకు చెందిన 3 వ తరగతి విద్యార్థి జి.సాత్విక్ రాజ్, మూడవ బహుమతి సాధించినందుకు చైతన్య, వశిష్ట పాఠశాలల అధినేత కొండూరు రెడ్డెయ్య రాజు 3వ తరగతి విద్యార్థి సాత్విక్ రాజ్ ను విద్యార్థి తల్లి దండ్రులు జి వెంకట రమణ, జి సునీత మ్యాథ్స్ ఉపాధ్యాయురాలు అరుణ, అబాకస్ ట్రైనర్ నాగార్జున, ఉపాధ్యాయ బృందంన్ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

ఆత్మహత్యకు పాల్పడుతున్న వ్యక్తిని కాపాడిన పోలీసులు

విశాలాంధ్ర–సిద్దవటం : సిద్దవటం మండలం భాకరాపేట గ్రామ రైల్వే పట్టాలపై ఎవరో వ్యక్తి పడుకుని ఉన్నాడని 100 డయల్ నుండి సిద్దవటం పోలీస్ వారికి ఫోన్ రాగా వెంటనే స్పందించిన సిద్దవటం పోలీస్ హెచ్‌సి 697 శివ ప్రసాద్ రెడ్డి, పీసీ 887 నాగరాజులు భాకరాపేట రైల్వే పట్టాలపై పడుకుని ఉన్న వ్యక్తి వద్దకు వెళ్లగా అతను సూపర్ వాస్మోల్ తాగి రైలు కింద పడి చనిపోవాలనే ఉద్దేశ్యంతో ఉన్న అతన్ని కాపాడి వెంటనే అతని బంధువులకు సమాచారం ఇచ్చి 108 అంబులెన్సులో కడప రిమ్స్‌కు పంపించారు. అతనికి ఎటువంటి ప్రాణాపాయం లేదని తెలిసింది. బద్వేల్‌కు చెందిన వెంకట సుబ్బయ్య అను వ్యక్తి కుటుంబ కలహాలు వలన చనిపోవడానికి ప్రయత్నించినట్లు సమాచారం.

అభివృద్ధిని ప్రజలకు వివరించండి

విశాలాంధ్ర- గాలివీడు: వైకాపా ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించాలని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి వాలంటీర్లకు సూచించారు. మంగళవారం గాలివీడు 1,2,3 సచివాలయాల పరిధిలోని వాలంటీర్లతో సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ రాబోయే 40 రోజులు అత్యంత కీలకమని వాలంటీర్లకు తెలిపారు. కస్టర్ల వారిగా వారికి కేటాయించిన కుటుంబల వద్దకు వెళ్లి జగనన్న ప్రభుత్వం వల్ల వారికి కలిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరించి , భవిష్యత్తులో మరింత అభివృద్ధి ,సంక్షేమం ఇలాగే జరగాలంటే రాబోయే ఎన్నికల్లో మరొక మారు వైసిపి పార్టీకి ఓటు వేసి గడికోట శ్రీకాంత్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలని తెలిపారు. ఎక్కడైనా త్రాగునీరు, వీధిలైట్లు వంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే ఎప్పటికప్పుడు పరిష్కా ర మార్గం చూపుతామని తెలపారు.గాలివీడు గ్రామంలో నాలు గు రోడ్ల రహదారి, మంచి డ్రైనేజీ వ్యవస్థ, ప్రభుత్వ జూనియర్ కళాశాల,గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,హెల్త్ క్లీనిక్ సెంటర్లు, సిసిరోడ్లు, గుర్రాల మిట్ట,బలిజపల్లి, నల్లగుట్ట, నాయనవారి పల్లి హౌసింగ్ కాలనీలు, నాడు నేడు బడులు అభివృద్ధి చేశామన్నా రు. ఇంతలా అభివృద్ధి చెందడానికి ముఖ్య పాత్ర పోషించిన ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిని రాబోయే ఎలక్షన్లలో మన గాలివీడు గ్రామం నుండి అత్యధిక మెజారిటీని బహుమతిగా ఇవ్వటానికి ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు.

ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయండి: సిపిఐ

విశాలాంధ్ర - రాజంపేట: ఎన్నికల బాండ్ల విషయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ.) ఎన్నికల బాండ్లు చెల్లవని, ఇవి రాజ్యాంగ విరుద్ధమైనవని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం గత నెల 15న తేల్చి చెప్పింది. ఈ బాండ్లకు సంబంధించిన వివరాలను మార్చి 6వ తేదీకి ఎన్నికల కమిషన్ కు అందించాలని, ఆ వివరాలను ఎన్నికల కమిషన్ ప్రజలకు అందుబాటులో ఉండేలా తమ వెబ్ సైట్లో ప్రకటించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన పాటించే ఉద్దేశం ఎస్.బి.ఐ. యాజమా న్యంలో ఏ కోశాన కనిపించకపోవడం చాలా దారుణమని బిజెపి పార్టీని నమ్ముకొని చేయడం ద్వారా ఎస్బిఐ ముం చేయడం ఖాయమని మంగళవారం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, నియోజకవర్గ కార్యదర్శి ఎం శివరామకృష్ణదేవర సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం 2017లో ఎన్నికల బాండ్ల విధానాన్ని ప్రవేశ పెట్టినప్పటి నుంచే వీటి మీద వివిధ వర్గాల నుంచి వ్యతిరేకత వస్తూనే ఉందన్నారు. ఇప్పటికైనా బిజెపి ఇలాంటి మోసపూరితమైన రాజ్యాంగ విలువలు తెలియని ఆ పార్టీ చేతుల్లో ఇరుక్కొని ఎస్బిఐ ముంచొద్దని వారు కోరారు. ఈ ఎన్నికల బాండ్లను ఈ దేశంలో తిరస్కరించిన పార్టీలైన ఉన్నా యంటే అవి కేవలం కమ్యూనిస్టు పార్టీలేనని గుర్తు చేశారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుక

విశాలాంధ్ర- యర్రగుంట్ల : వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీ ఆవిర్భావ వేడుక మంగళ వారం ఎర్రగుం ట్లలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాల యం వద్ద పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంచుకుంటూ శ్రేణులు సంతో షంగా కనిపించా రు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడు తూ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తోందని గుర్తుచేశారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూర్చుతోందని వివ రించారు. జరుగనున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని పిలుపునిచ్చారు. ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డిని మరోమారు గెలిపించుకోవడం ద్వారా రాష్ట్ర, జమ్మలమడుగు అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.

ఐకాన్ విల్లాస్‌లో అడుగడుగునా అక్రమాలే

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరం, ఎర్రముక్కపల్లి సమీపంలో, భాకరాపేట వద్ద ఐకాన్ విల్లాస్ యజమాని రాజాసింగ్ కొనుగోలుదారుల వద్ద నుండి కోట్ల రూపాయలు వసూలు చేసి నిర్మాణాలు పూర్తి చేయకుండా, నిబంధనలను అడుగడుగునా అతిక్రమించి, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని తక్షణం అధికారులు విచారించి క్రిమినల్ కేసులు నమోదు చేయకపోతే ఆందోళన తప్పదని మంగళ వారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఐకాన్ విల్లాస్ లో తవ్వే కొద్ది రాజాసింగ్ అక్రమా లు అడుగడుగునా వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. సువిశాలమైన రోడ్లు, ఆహ్లాదకరమైన పార్కులు, అన్ని హంగులతో ఇల్లు అతి తక్కువ ధరకే అందుబాటులో అంటూ రంగురంగుల బ్రోచర్లు, ప్రకటనలతో ఊదర గొట్టి మధ్యతరగతి ప్రజలను మభ్యపెట్టి వారి నుండి కోట్ల రూపాయలు కొల్లగొట్టి కట్టబెట్టడం పరిపాటిగా మారిందన్నారు. ఐకాన్ విల్లాస్ లో కొంతమంది 90% డబ్బులు చెల్లించి ఇంటి నిర్మాణం పూర్తి చేసి ఇవ్వాలని రాజాసింగ్ ను అనేక పర్యాయాలు కలిసి విన్నవించిన పట్టించు కోకుండా బెదిరింపులకు దిగుతున్నాడని తమ వద్ద వాపోయారని అన్నారు. నగరపాలక సంస్థకు ఇంటి పన్ను చెల్లిస్తున్నప్పటికీ నగరపాలక సంస్థ నుండి నీటిని పొందే వెసులుబాటు లేదని, అనివార్యంగా అక్కడే ఉన్న నీటిని వాడుకోవాలం టే రాజాసింగ్ షరతులకు లోబడి ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నది అన్నారు. ఎవరైనా స్థానికంగా నివాసముం టున్న వారు మౌలిక సమస్యల పైన మాట్లాడితే వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ, తనకు అధికార పార్టీ నేతలు అండదండలు ఉన్నాయంటూ, పోలీసులను ఉసిగొల్పి బెదిరింపులకు పాల్పడుతున్నాడు అన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. ఐకాన్ విల్లాస్ లేఅవుట్ నిర్మాణంలో జరిగిన అక్రమాలను వెలికి తీసి, నిబంధనలను అతిక్రమించిన ఐకాన్ విల్లాస్ యాజమాన్యం రాజా సింగ్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలును వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షు డు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పార్టీ జెండా ఎగురవేశారు.కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, కౌన్సిలర్లు, వైఎస్ఆర్ సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ఒకడితో మొదలైన పార్టీ నేడు కోట్లాదిమంది ప్రజల ఆశీస్సులతో అతి పెద్ద పార్టీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. మహానేత వైఎస్ఆర్ ఆశయ సాధనే ధ్యేయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజూర్ రెహమాన్, కౌన్సిలర్లు ఆసీఫ్ అలీ ఖాన్, షబ్బీర్, గౌస్ ఖాన్,ఫయాజ్ అహమ్మద్, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, జానం రవీంద్ర యాదవ్ , పట్టణ పార్టీ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, మాజీ జెడ్ పి టి సి హసన్ బాషసుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, అన్నా సలీం, భాస్కర్ , మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్, సంజీవయ్య,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, కొత్తిమీర ప్రసాద్,యువజన విభాగం అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్,అబుజర్, కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ, నవాజ్ ,ఖాదర్ వలీ, ఫైరోజ్ ఖాన్, మోక్షిత్, జావీద్, అమీర్,నాదర్,అశోక్ ,మాసాపేట ఏవి రమణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

విశాలాంధ్ర - చెన్నూరు : మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశ్యమని యువనేత, సీకే దిన్నె జడ్పిటిసి నరేన్ రామాంజుల రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చెన్నూరు పంచాయతీ పార్కు ఆవరణం లో ఏపిఎం గంగాధర్ ఆధ్వర్యంలో నాలుగో విడత చేయూత సంబరాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరేన్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండల వ్యాప్తంగా 1761 మందికి చేయూత పథకం ద్వారా అక్క చెల్లెమ్మలకు లబ్ది చేకూరిందని తెలిపారు. చెప్పినవన్నీ చెప్పినట్టుగా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, మళ్లీ మీకు సంక్షేమ పథకా లు అందాలంటే మనమందరం ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని చేసుకో వాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, ఉప మండల అధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి(చిన్న), టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, సీనియర్ నాయకులు గణేష్ రెడ్డి, సర్పంచులు కళ్యాణ్, చంద్ర యాదవ్, సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ నాగిరెడ్డి, యువ నాయకులు ప్రదీప్ కుమార్ రెడ్డి, గుమ్మల్ల మధుసూదన్ రెడ్డి, బిసి యువ నాయ కుడు నిత్యపూజయ్య, రవి, హరి, ఎంపీడీవో సుబ్రహ్మ ణ్య శర్మ, ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

బాలికోన్నత పాఠశాలను తనిఖీ చేసిన డిఈఓ

విశాలాంధ్ర - చెన్నూరు : బాలికోన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం.అనురాధ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులు, జగనన్న విద్యా కానుక, మధ్యాహ్నం భోజనం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. టోఫెల్ బోధన గురించి నాలుగో తరగతి విద్యార్థులను పరిశీలించారు. ఎల్ఈపీ కార్యక్రమం వాటి రిజిస్టర్లు పరిశీలించారు. తదుపరి విద్యార్థినులతో మమేకమై ప్రశ్న జవాబు పద్ధతిలో వారి నుండి సమాధానాలు రాబట్టారు. తదుపరి అభ్యసనాభివృద్ధికి సంబంధించిన రికార్డులు, పిల్లల నోటుబుక్కులు పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు.

అభివృద్ధికి నిదర్శనమని చెప్పడం హాస్యాస్పదం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: పులివెందుల అభివృద్ధి రాష్ట్రానికే ఆదర్శమని ముఖ్యమంత్రి జగన్ చెప్పడం హాస్యాస్పదమని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. వేంపల్లెల లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి అంతా బూటకంలో చూపి రాష్ట్రానికే తలమానికమని పేర్కొనడం అపద్ధమన్నారు. ఆంధ్రప్రదేశ్ అప్పులమైనం దుకు ఆదర్శమా లేక అరాచకాలకు అడ్డాగా మారినందుగా అని ఆయన సూటిగా ప్రశ్నిం చారు. కాగా పౌరసత్వ సవరణ చట్టం అమలుచేయాలని మోదీ నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరమన్నారు. 2019 డిసెంబరులో మోదీ ప్రభుత్వం పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పటికీ కాంగ్రెస్‌పార్టీ వ్యతిరేకించిందన్నారు. మరికొన్ని బిజెపి మిత్ర పక్షాలు కూడా ఈ బిల్లును వ్యతిరేకం చాయన్నారు. కానీ దురదృష్టవశాత్తూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైసీపీ, టీడీపీ ఎంపీలు ఈ బిల్లుకు మద్దతు పలికాయన్నారు. మద్దతు ఇవ్వకుండా ఉండి ఉంటే ఈ బిల్లుకు చట్ట రూపం దాల్చి ఉండేదికాదన్నారు. పౌరసత్వ సవరన చట్టానికి బిజెపి ఎంత కారణమో వైసీపీ, టీడీపీలు అంతేకారణమన్నారు. ఇప్పటికైనా ఈ బిల్లుపై కేంద్రం మరోసారి పునరాలోచించుకోవాలని తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏలోకి టిడిపి చేరిక ఆత్మ హత్యకు మించిన అపరాధం అని గుండ్లకుంట శ్రీరాములు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అన్నారు. 2014లో ప్రత్యేక హోదా సహ విభజన హామీలన్నీ తూచా అమలు చేస్తామని బిజెపి చేతిలో చెయ్యేసి చెప్పిందని నాడు టిడిపి, జనసేన ప్రకటించా యి. మోడీ, చంద్రబాబు, పవన్ ఉమ్మడి వేదికలపై సమిష్టిగా చేతులెత్తి అభివాదాలు చేసి మరి ఓట్లు అడిగారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో బాబు అధికార పీఠాలు ఎక్కి రాష్ట్రానికి సాధించింది ఏమిటి? మొదటి నాలుగేళ్లు అక్కడా, ఇక్కడా పదవులు పంచుకొని చెట్టాపట్టాలేసుకు తిరిగారు. 2014లో ఎందుకు కూటమి కట్టారు, 2019లో దేనిపై విబేధించి విడిపోయారు. మరల 2024 ఎందుకు కలుస్తున్నారు అనే ప్రశ్నలకు ఆ పార్టీలు ప్రజలకు సమాధానం చెప్పాల్సిందిగా ఈ సందర్భంగా శ్రీరాములు కోరారు. రాష్ట్రాన్ని బిజెపి అంధకారంలోకి నెట్టగా, బిజెపి, టిడిపి, జనసేన పొత్తు పెను చీకట్లు చీల్చడానికంటున్నారు. రాష్ట్రానికి భవిష్యత్తు లేకుండా చేసిన బిజెపితో సాన్ని హిత్యం కొత్త శుభారంభం వారికి కనిపించిందా అని ప్రశ్నించారు. కావున రాష్ట్ర ప్రజలు విజ్ఞతతో పార్టీలను, వారి అవకాశాన్ని, పనితీరును పరిశీలించి అన్ని విధాలా ప్రజలకు న్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని గుండ్లకుంట శ్రీరాములు కోరారు. విలేకరుల సమావేశంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, పిసిసి డెలిగేట్ పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలమ్మ పాల్గొన్నారు.

పవిత్ర రంజాన్ ప్రారంభోత్సవ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులు నెల రోజుల పాటునియమ నిష్టలతో కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి,ముస్లిం సోదరభావాన్ని పెంపొందించి,వారి జీవితాల్లో నూతన ఉత్సాహన్ని నింపాలని, మహుమ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన రంజాన్ మాసంలోఅల్లాహ్ కృపకు పాత్రులౌతారని క్రమశిక్షణ,దాతృత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్ మాసం గొప్ప సందేశం అంటూముస్లిం సోదర సోదరీ మణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

మిట్స్ అధ్యాపకులు జపాన్ విశ్వవిద్యాలయం సందర్శన

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు ఏం.బి.ఏ విభా గంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న శ్రీకాంత్ బొంతల కు గకుషుయిన్ విశ్వవిద్యాలయం, జపాన్‌ను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. భారతదేశం, ఇండోనేషియా వంటి ఆసియా దేశాలు సాధించిన విజయాల స్థాయి సమయ శ్రేణి విశ్లేషణ మరియు ఇతర వాటితో పోల్చడం అనే అంశములపై పరిశోధన నిమి త్తము జరిగిన ఫాకల్టీ రీసెర్చ్ కొలాబరేషన్ సమావేశము లో పాల్గొనుటకు ఆహ్వానం లభించిందని, ఈ విషయమై ఆయన చర్చించినట్లు తెలిపారు. ఈ అవకాశం ను అందజేసిన జపాన్ ప్రొఫెసర్ యుకారి శిరోటా, ఎకనామిక్స్ ఫ్యాకల్టీ, గకుషుయిన్ విశ్వ విద్యాలయంకు కళాశాల తరుపున కృతజ్ఞతలు తెలియ జేసారు. శ్రీకాంత్ బొంతల ను కరెస్పాండంట్ డాక్టర్. యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ గీతా దేవి, ఇంటెర్నేషన్ రిలేషన్స్ డీన్ శ్రీమంత బసు, సీనియర్ మేనేజర్ యూ. విజయ లక్ష్మి తదితరులు అభినందనలు తేలియజేశారు

తలనీలాల వేలంతో 1రూ.8,40,000 ఆదాయం

విశాలాంధ్ర- గుర్రంకొండ :మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో వేంచేసిన శ్రీ రెడ్డమ్మ దేవత దేవస్థానంలో భక్తులు అమ్మవారికి సమర్పించు తలనీలాలు సేకరించుకొను హక్కునకు మంగళ వారం ఈ టెండర్, కం, సీల్డ్ టెండర్ కం బహిరంగవేలము దేవదాయ శాఖ అధికారి రవి కుమార్ పర్యవేక్షణలో ఐదవ సారి నిర్వహించడమైనది. నలుగురు పాటదారులు రూ. 5,00000లు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొన్నారు.ఒకరు రూ.18,11,555 లకు సీల్డ్ టెండర్ వేసి ఉన్నారు. బహిరంగ వేళము ద్వారా రూ.18,40,000లకు హెచ్చు పాట పాడిన చెన్నకేశవ ప్రొద్దుటూరు వారి పాటను ఖరారు చేయడమైనదని ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి , మంజుల తెలియజేశారు.

ఎంప్లాయిస్‌కు రహస్య ఓటింగ్ సౌకర్యం కల్పించాలి

ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ యాదవ్ డిమాండ్

విశాలాంధ్ర-పీలేరు:ఎంప్లాయిస్ కు రహస్య ఓటింగ్ సౌకర్యం కల్పించాలని ఏపీ టీచర్స్ ఫెడరేషన్(ఏపిటీఎఫ్) అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ యాదవ్ సూచించారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం పోస్టల్ బ్యాలట్ విధానంలో పేపరు బ్యాలట్ ఇస్తున్నారని, దీంతో ఉద్యోగి బ్యాలెట్ కవర్ పై తమ చిరునామా సహా రాయడం వలన లెక్కింపు సమయంలో ఆ ఉద్యోగి ఎవరికి ఓటేశారో ఇట్టే తెలిసిపోతోందని, దాంతో పార్టీల నాయకులు వలన ఉద్యోగులు భవిష్యత్తు లో సమస్యలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసాడు. అందువలన ఉద్యోగులు తమ ఓటు హక్కును కూడా సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా ఈవీఎంలో రహస్యంగా ఓటేస్తుంటే , ఉద్యోగులుకు మాత్రం బహిరంగ పద్దతిలో ఉండడం వలన అధికారంలోకి వచ్చే పార్టీ నాయకులు వలన కొన్ని ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తోటి ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. కావున ఎన్నికల డ్యూటీ లలో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యలెట్ కాకుండా ప్రజలకు వలెనే ఈవీఎం కేటాయించి, ఆయా మండల కేంద్రంలో ముందురోజే ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించాలన్నారు. దీంతో ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోగలరని అన్నరు. పోస్టల్ బ్యాలెట్ వలన తాము ఎవరికి ఓటేశారో తెలిసిపోతుందని భావించి చాలామంది ఉద్యోగులు ఓటుకు దూరమౌతున్న పరిస్థితి కూడా ఉందని, ఆయా ఉద్యోగులు పనిచేస్తున్న శాఖల పై అధికారుల ధృవీకరణ పత్రాల ఆధారంగా సులభతరంగా ఓటేసే విధానం అమలు చేయాలని సూచించారు. ఈ విషయమై ఎన్నికల కమిషన్ పరిశీలించి తగు న్యాయం చేయగలరని కోరారు.

ఘనంగా మహిళ దినోత్సవం కార్యక్రమం

విశాలాంధ్ర-రామసముద్రం : అంతర్జాతీయ మహిళా దినోత్సవ మంగళ వారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది.మండల విద్యాశాఖ అధికారి హేమలత అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు , ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల మురళి ఎస్టియు మండల అధ్యక్షుడు అయూబ్ ఖాన్ మాట్లాడుతూ మహిళల గొప్పతనాన్ని తెలియ జేశారు.మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు మరోవైపు కుటుంబ బాధ్యతలు మోస్తూ ముందుకెళుతున్నట్లు చెప్పారు. ఎస్‌టియు ప్రధాన కార్యదర్శి రమాదేవి మండల యూటీఎఫ్ నాయకురాలు హేమలత మాట్లాడుతూ మహిళా అభ్యుదయానికి ప్రతి ఒక్కరు కృషి చేయా లని కోరారు. పురుషులకు దీటుగా మహిళలు కూడా ప్రతి రంగంలోనూ ముందుకు వెళ్లినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.ఈ సంద ర్భంగా మండల విద్యాశాఖ అధికారి హేమలత మండల ఉపాధ్యాయులు సన్మానించారు.అలాగే స్థానిక కేజీబీవీ పాఠశాల ఎస్ఓ మస్తాన్ బి , చెంబకూరు ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నూర్జహాన్, నరసా పురం ఉపాధ్యాయిని హేమలత ,ఎర్ర పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల దాసర్లపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత లను మండల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో ఎస్ టి యు నాయకులు సురేష్ , శంకర్, నరసింహులు ,మహీధర్ రావు, శివశంకర్, అనిల్ కుమార్ మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర బలిజ సేన సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉండే సురేష్ బాబు

విశాలాంధ్ర-పీలేరు:.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బలిజ సేన సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉండే సురేష్ బాబును రాష్ట్ర బలిజ సేన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ రాయల్ నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు తమపై నమ్మకం ఉంచి ఈ పదవికి జిల్లా స్థాయిలో కల్పించినందులకు వారికి నూతన కమిటీ కార్యవర్గ సభ్యులందరికీ తాను రుణపడి ఉంటానని పేర్కొన్నారు తమకు ఇచ్చిన ఈ పదవి బాధ్యతలను బాధ్యతాయుతంగా బలిజల అభివృద్ధికి. సంఘ అభివృద్ధికి. నిరంతరం సేవలందిస్తానని. ఈ సంఘ పురోభివృద్ధి కి సాయి శక్తుల తమ వంతు సేవలందిస్తానని జిల్లా వ్యాప్తంగా. అన్ని బలిజ సేన సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయుటకు కృషి చేస్తానని. రాష్ట్ర బలిజ సేన సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ కి మరో మారు తమ తరపున ధన్యవాదములు తెలుపుచున్నానని తెలిపారు.

మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర- రామ సముద్రం :మహిళల అభి వృద్దే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి మదన పల్లి నియోజకవర్గం వైకా పా సమన్వయకర్త నిసార్ అహ్మద్ తెలిపారు మంగళ వారం స్థానిక జనార్ధన స్వామి ఆలయం వద్ద వైఎస్ఆర్ చేయూత కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నిరంగాలలోనూ మహిళలకు పెద్దపెట్టవేశారని కొనియాడారు మహిళా పక్షపాతిగా ప్రతి ఒక్క పథకం మహిళల పేరు మీదే అందజేస్తున్నారని తెలిపారు వచ్చే ఎన్నికల్లో మహిళలు వైకాపాను ఆదరించి తిరిగి అధికారం చేపట్టేందుకు తోడ్పాటు అందించాలని కోరారు నిసార్ అహ్మద్ నరేష్ కుమార్ రెడ్డి లను వైకాపా నాయకులు సదుం రవీంద్ర హైదర్ గజమా లతో సత్కరించారు 2019లో గ్రామాలలో నీటి సరఫరా చేసిన ట్యాంకర్ యజమానులు తమకు లక్షలాది రూపాయలు బిల్లు రావాలని నరేష్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు వెంటనే బిల్లులు మంజూరయ్యే విధంగా మంత్రి దృష్టి తీసుకెళ్లి సహకరించాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి జడ్పీటిసి రామచంద్రారెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణారెడ్డి వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి ఎంపీడీవో నారాయణస్వామి ఏపిఎం సుబ్రహ్మణ్యంకన్వీనర్ నందకుమార్ రెడ్డి సచివాలయ కన్వీనర్ ప్రకాష్ దొడ్డిపల్లి ఆనంద కనగానిగెవన్న కృష్ణప్ప నారాయణస్వామి శివ అంబరీష్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-మదనపల్లె :మదనపల్లి లయన్స్ క్లబ్, కలకడ లయన్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. మంగళవారం కలకడ మండలం నల్లగుట్టపల్లిలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో ఆవులు, గొర్రెలు, మేకలను పశు వైద్యులు పరీక్షించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ పశు వైద్య శిబిరానికి స్థానిక రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సద్వినియోగం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి, కలకడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర నాయుడు లు మాట్లాడుతూ ముఖ్యం గా గ్రామీణ పాడి రైతులు మరియు గొర్రెలు పెంపకం దారులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని లయన్స్ క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల ప్రధాన ఆర్థిక వనరులు పాల దిగు బడులేనని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో పశు సంపద ఆరోగ్యానికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఎం జె ఎఫ్ పి ఆర్ ఓ లయన్ గౌతమ్ రెడ్డి, జి ఎస్ టి మెంబర్ లయన్ మహేష్ , లయన్ డాక్టర్ హసన్ సాహెబ్, డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్ తేజ, లయన్ లాల్జీ, లయన్ వెంకట్రామయ్య మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో కుటుంబ అభివృద్ధి సాధ్యం-నల్లారి తనూజా రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు: 6 గ్యారంటీలతోనే టీడీపీ జనసేన ఉమ్మడిగా ఆంధ్రప్రదేశ్లో కుటుంబ అభివృద్ధి జరుగుతుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి తనుజ రెడ్డి తెలిపారు. సోమవారం నుండి ఆమె కలికిరి మండ లంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి తిరిగితే 6 గ్యారంటీలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా కిషోర్ కుమార్ రెడ్డిని గెలిపించు కోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీల పాంప్లెట్లు ఇంటింటికి ఓటర్లకు పంచుతూ వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పిటిసి మాలతి, మాజీ సర్పంచ్ గడ్డం అంజమ్మ, హజరత్ ముస్తఫా, తదితర తెలుగుదేశం, జనసేన నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

అర్హులకు న్యాయం చేయవలెను

అర్హులైన నిరుద్యోగులు, మెడికల్ యూనియన్ నాయకులు

విశాలాంధ్ర -కడప : కడప గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ పరిధిలో జీఎంసి కడప, మెంటల్ హాస్పిటల్ కడప, క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ కడప మొదలగు ఇన్స్టిట్యూషన్ నందు 196 నాన్ మెడికల్ ఉద్యోగాల పోస్టుల రిక్రూట్మెంట్ కోసం కంబైన్డ్ నోటిఫికేషన్ 2023 డిసెంబర్ నందు ప్రకటించడం జరిగినది వివిధ క్యాడర్ల నిరుద్యోగ అభ్యర్థులు అప్లై చేసుకోవడం జరిగినది గత ఐదు రోజుల క్రితం కంబైన్డ్ నోటిఫికేషన్ ప్రొవిజినల్ లిస్టును రిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ వారు విడుదల చేయడము చాలామంది నిరుద్యోగులు మెరిట్ ప్రకారము ఇవ్వలేదు. రిక్రూట్మెంట్ నందు సెలెక్షన్ నందు చాలా అక్రమాలు అన్యాయం జరిగాయని బాధితులు ఆరోపించడం జరిగినది కొందరు యూనియన్ నాయకుల సహకారంతో నిరుద్యోగ అభ్యర్థులు గౌరవ ఉప ముఖ్యమంత్రి కలవగా వారు గౌరవ జిల్లా కలెక్టర్ వారిని సమస్యను పరిష్కరించమని కోరడము వారు కొందరు స్పెషల్ టీం ను వేసి పరిశీలించడం కూడా జరిగినది ఈ పరిశీలనలో చాలామంది అభ్యర్థులకు మెరిట్ను రోస్టర్ ను పాటించకుండా కొంతమంది సిబ్బంది అక్రమాలకు పాల్పడి అనర్హులకు సెలక్షన్ లిస్టులో చేర్చడం జరిగిందని గుర్తించడం జరిగినది కొందరు అభ్యర్థులకు న్యాయం జరగగా ఇంక నువ్వు కొందరు అభ్యర్థులకు అన్యాయం జరుగుతున్నదని అభ్యర్థులు వాపోతున్నారు ఉదాహరణకు కంబైన్డ్ నోటిఫికేషన్ నందు ఇప్పుడు ప్రకటించిన పోస్టులు అన్నీ లోకల్ వారికే మాత్రమే 80:20 ఉండాలి. కానీ రివైజ్డ్ ఫైనల్ లిస్టులో కానీ ఏ క్యాడర్ అయినా సింగిల్ క్యాడర్ ఉన్నప్పుడు అది ఓసి జనరల్ అభ్యర్థికి కేటాయించవలెను మరియు లోకల్ అభ్యర్థికి మాత్రమే కేటాయించవలెను ఉదాహరణకు ఈ సెలక్షన్ లిస్ట్ నందు ఎంఆర్టి మెడికో రికార్డు టెక్నీషియన్ అనే పోస్ట్ ఒకటి మాత్రమే ఉంది ఆ పోస్టుకు మెరిట్ ఉందని నాన్ లోకల్ అభ్యర్థికి కేటాయించడం జరిగినది వాస్తవముగా లోకల్ అభ్యర్థికి ముందు కేటాయించిలోకల్అభ్యర్థి కేటాయించాలి. అలాగే సింగిల్ పోస్టులు ఉన్న యోగా ఇన్స్పెక్టర్ మొదలగు క్యాడర్లకు నాన్ లోకల్ అభ్యర్థికి కేటాయించడం చాలా అన్యాయం అలాగే ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల నందు ఎనిమిది మందికి ఇద్దరు నాన్ లోకల్ కేటాయించడం చాలా అన్యాయం కావున సెలక్షన్ కమిటీ చైర్పర్సన్ అయినా గౌరవ జిల్లా కలెక్టర్ గారు ఈ అంశాన్ని పరిగణించి తీసుకొని సింగిల్ క్యాడర్ ఉన్న పోస్టు ఏదైనా లోకల్ అభ్యర్థికి కేటాయించాలని విన్నపము మరియు ఫార్మసిస్ట్ పోస్టులకు క్వాలిఫికేషన్ రిక్రూట్మెంట్ లో చూపించిన విధంగా డి ఫార్మసీ లేదా బీఫార్మసీ కలిగి ఉండవలెను సెలక్షన్ లిస్ట్ నందు మొగ్గరికి ఎంఫార్మసీ అభ్యర్థులకు కేటాయించారు ఎం ఫార్మసీ క్వాలిఫికేషన్ ఉన్న అభ్యర్థులకు కూడా వారు బీఫార్మసీలో కలిగిన మార్కులు మాత్రమే పరిగణించి తీసుకొని పర్సెంటేజ్ లెక్క కట్టి వారు బీఫార్మసీలో మెరిట్ లో ఉంటే ఇవ్వవలెను. రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ నందు ఎంఫార్మసీ వారికి ఎలాంటి అర్హతలు కలిగి న వారికి ప్రిఫరెన్షియల్ కేటా కింద ఇవ్వమని రిక్రూట్మెంట్ నందు లేదు కావున ఎం. ఫార్మసిఅభ్యర్థులను పరిగెనాలోకి తీసుకోవాలని కోరుతున్నారు. ఇంకను కొందరు వ్యక్తులు రిక్రూట్మెంట్ కు సంబంధము లేని వారు ముఖ్యముగా ఒక ల్యాబ్ టెక్నీషియన్ గారు రిక్రూట్మెంట్లో కంప్యూటర్ డేటా ఎంట్రీ నేపముతో సెలక్షన్ లిస్ట్ అతను కోరిన వారికి అనర్హులకు సెలెక్ట్ చేసి చేతివాటము ప్రదర్శించాడు. అక్రమాలకు పాల్పడ్డాడు. ఇతను చెప్పినదే వేదము గా సూపరింటెంట్ మరియు ప్రిన్సిపాల్ వ్యవహరించారు. తను ల్యాబ్ టెక్నీషియన్ డ్యూటీలు చేయకుండా రిక్రూట్మెంట్ లో ఏమి సంబంధం అని పలువు నిరుద్యోగులు ఆఫీసు సిబ్బంది గుసగుసలాడుకు న్నారు. మరియు ఇద్దరు రిటైర్డ్ అయిన సీనియర్ అసిస్టెంట్లను ఆఫీసులో గత మూడు నెలల నుండి పెట్టుకుని వారి చేత కూడా రిక్రూట్మెంట్ జరిపిస్తున్నా రు. వారు కూడా అక్రమాలకు పాల్పడుతున్నారు. అన్నియువల్పి కంబైన్డ్ నోటిఫికేషన్ ఇష్టారాజ్యముగా మెరిట్ పక్కనపెట్టి రోస్టర్ పాటించకుండా మరియు నాన్ లోకల్ వారికి అగ్ర తాంబూలం వేసి బంగారం చేయడం జరుగుతున్నది వెంటనే ఉన్నతాధికారులు జోకులు చేసుకొని మొత్తం రిక్రూట్మెంట్ ఆపి అర్హులకు న్యాయం చేయవలెనని అంతవరకు సెలక్షన్ ఎవరికీ చేయవద్దని పలువురు నిరుద్యోగులు మరియు యూనియన్ నాయకులు కోరుకుంటున్నారు.

ఇందిరమ్మ అభయం పేదలకు వరం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణంలోని గిరినగర్ కాలనీలో ఇందిరమ్మ అభయ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ఆడబిడ్డల కోసము ఇందిరమ్మ అభయం పథకము అమలు చేస్తామని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ జ్యోతి తెలిపారు. రాష్ట్రంలోని పేద ఆడబిడ్డలకు ప్రతినెల 5000 రూపాయ లు ఇచ్చే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఇందిరమ్మ అభయం పథకాలను యాప్లో అర్హులైన కొంతమంది మహిళా వివరాలు పొందుపరచడం జరిగింది. అర్హులైన ప్రతి మహిళా వివరాలు ఈ యాప్ ద్వారా సేకరించడం జరుగుతుంది. ఈ పథకం అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలి పేద కుటుంబాలకు అండగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఈ పథకాన్ని ప్రారంభించింది అంటూ విజయ జ్యోతి తెలిపారు.

ఎన్నికల ప్రశాంతతకు సహకరించండి

-స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగం
-యర్రగుంట్లలో పోలీసుల కవాతు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ట్రైనీ డీఎస్పీ శ్రీకాంత్, పట్టణ సిఐ ఆర్.ఈశ్వరయ్య కోరారు. మంగళవారం కేంద్ర బలగాలతో ఎర్రగుంట్లతో పాటు పోట్లదుర్తి, చిలరాజుపల్లె, దండుపల్లె గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో సమావేశమై ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా సహకరించాలని కోరారు. పోలీసుల కవాతు ప్రజలలో మనోధైర్యాన్ని నింపుతుందని చెప్పవచ్చు. సమస్యాత్మక, ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు భాస్కర్రెడ్డి, చిరంజీవి, కమాండర్ జితేంద్రకుమార్, పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి సీఎం వైఎస్ జగన్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసు లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం పైన సమావేశ హాలులో తహశీల్దార్ ఆర్.శివరాముడు ఆధ్వర్యంలో జరిగిన జగనన్న కాలనీ ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడా రు. ఇంటి పట్టాలు పంపిణీ చేయడం చారిత్రాత్మక మన్నారు. 2200 మందికి మహిళలకు ఇంటి పట్టాలు ఇవ్వడమే కాకుండా ఇంటి నిర్మాణానికి సహకరించి వారిని లక్షాధికారులను చేశామన్నారు. జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి అందించన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో జగనన్న రుణం తీర్చుకోవాలన్నారు. 4 విడత చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, తహశీల్దార్ ఆర్.శివరాముడు, డిప్యూటీ తహశీల్దార్ డి.అమ రేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్, రీసర్వే డిటి మానస, సర్వేయర్ కర్నాటి సుదర్శన్, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, జడ్పిటిసి పోలంకోట రత్నమ్మ, సర్పంచ్ బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, ఎమ్మెల్యే పిఏస్ ఎంపి కిష్టయ్య, వెలుగు ఏపీ నిరంజన్ కుమార్, వైసిపి పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు లబ్ధిదారులు పాల్గొన్నారు.

బంగారు పథకం సాధించిన దాల్మియా

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని చిన్నకొమెర్ల గ్రామంలో వున్నా ప్రముఖ దాల్మియా సిమెంట్ అనుబంధ సంస్థ అయిన దాల్మియా సిమెంట్ (భరత్) లిమిటెడ్ కడప యూనిట్ కు సిఐఐ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సలెన్స్ విభాగంలో ఇండస్ట్రియల్ సేఫ్టీ లీడర్షిప్ కేటగిరీ కింద బంగారు పథకం అవార్డు సాధించిందని దాల్మియా దాల్మియా అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం విజయవాడలో అవార్డ్స్ కార్యక్రమం విజయవాడలో ఘనంగా జరిగిందన్నారు. సిఐఐ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డులు పారిశ్రామిక సంస్థలలో అత్యుత్తమ భద్రతా పనితీరును గుర్తించడం, ప్రమాదాల నివారణ మరియు భద్రతను ప్రోత్సహించే సంస్కృతిని ప్రోత్సహించడం,ఆంధ్రప్రదేశ్లోని పరిశ్రమలు అమలు చేస్తున్న భద్రతా చర్యల యొక్క పటిష్టతను గుర్తించినట్టు మరియు ఎండి డాక్టర్ ఎం లక్ష్మీ ప్రసాద్ నుండి ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం జరిగిందన్నారు. దాల్మియా సిమెంట్ కఠినమైన శిక్షణ, చురుకైన పర్యవేక్షణ మరియు ఉత్తమ పద్ధతులలో వ్యూహాత్మక పెట్టుబడిని కలిగి సమగ్ర విధానం ద్వారా భద్రతకు ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నా రు. సంఘటన విశ్లేషణ, రెగ్యులర్ ఆడిట్లు మరియు భద్రతా కార్యక్రమాలపై ఉద్యోగుల అభిప్రాయాన్ని ప్రోత్సహించడం ద్వారా నిరంతర అభివృద్ధి సాధించామని,ఈ నిబద్ధత అన్ని ప్లాంట్లలో అత్యధిక భద్రతా ప్రమాణాలకు హామీ ఇస్తుందని అన్నారు.ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. తెలిపారు. దాల్మియా సిమెంట్-కడప యూనిట్కు ప్రాతినిధ్యం వహిస్తున్న పి. సుధీర్ కుమార్ రెడ్డి, ఇతర ప్రముఖుల సమక్షంలో సిఐఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైసీపీ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డు లోని దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి సంబరా లు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, ఎంపిపి శేఖర్ యాదవ్, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సిపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, నాటక కళా పరిషత్ డైరెక్టర్ బండారు సూర్యనారాయణ, వైసీపీ కౌన్సిల ర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వవైభవం తీసుకువస్తాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు అధ్వర్యంలో 127 రైల్వే కోడూరు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తామని నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానం దరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిట్వేల్ రోడ్డులోని విజయ కన్వెన్షన్ లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.

ఏపీఎన్ఆర్టీఎస్ చేసిన మేలు జీవితంలో మరచి పోలేను



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం చిన్న గొట్టిగల్లు మండలానికి చెందిన పప్పు పద్మ 2 ఏళ్ల క్రితం జీవనోపాధి నిమిత్తం కువైటీ ఇంట్లో హౌస్ మెయిడ్ గా వచ్చింది వచ్చినప్పటి నుంచి కష్టాలు అయినాతన ముగ్గురు కుమారుల ఉజ్వల భవిష్యత్తు కొరకు కష్టం ఉన్న భరిస్తూ పనిచేసుకుంటూ వచ్చింది.24/02/2024 నా చిన్న కుమారుడు తరుణ్ ఆత్మహత్య ప్రయత్నం తన కుమారుడి కండిషన్ చాలా సీరియస్ గా ఉంది డాక్టర్ రెండు మూడు రోజులు పోతే గాని ఏం చెప్పలేము అని చెప్పడంతో తన కుమారుడి చుడానికి స్వదేశానికి వెళ్లేందుకు తన కువైటి ని అడిగితే వారు తనను పంపడానికి నిరాకరించారు ఈ విషయం గల్ఫ్ కో కన్వీనర్ గోవిందు నాగరాజు దృష్టికి తీసుకొని వెళ్ళగానే వెంటనే స్పందించి ఏపీఎన్ఆర్టీ ఎస్ రీజనల్ కోఆర్డినేటర్ నాయిని మహేశ్వర రెడ్డి కి విషయం వివరించి ఇండియా కు పంపమని అభ్యర్థించగా వెంటనే మహేష్ భారత రాయబార కార్యాలయం అధికారులతో మాట్లాడి సంబంధిత పేపర్ వర్క్ పనులు పూర్తి స్పాన్సర్ ను అంబాసి వద్ద పిలిపించి పప్పు పద్మ ను ఎందుకు స్వదేశానికి ఎందుకు పంపలేదు అని ఆమె పాస్ పోర్ట్ విమాన టికెట్ తెచ్చి ఇచ్చేది అని అడగక నిన్న ఈనెల మార్చి 11వ తేదీన విమాన టికెట్, దారి ఖర్చులు కువైటి ఇచ్చారు. పప్పు పద్మ మాట్లాడుతూ ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ ద్వారా ప్రవాసాంధ్రులకు ఆదుకుంటున్న ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి కి అధ్యక్షులు మేడపాటి ఎస్ వెంకట్ కి, సీఈఓ పి. హేమలత కి, డైరెక్టర్ ఇలియాస్ కి, వైకాపా కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి కి, ముఖ్యంగా నేను ఇండియా వెళ్ళేందుకు అన్ని విధాలా సహకరించిన నాయిని మహేశ్వర రెడ్డికి, భారత రాయబార కార్యాలయం అధికారులకు, గోవిందు నాగరాజు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దేవుడి దయ వలన నా కుమారుడి ఆరోగ్యం స్థిరంగా ఉంది పివఎన్ఆర్టిఎస్ వారు చేసిన మేలు జీవితాంతం మరచిపోలేనని తెలిపారు.

సీఏఏ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : ఇన్సాఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చు రగిల్చి మళ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే సిఏఏ బిల్లు హడావుడిగా అమలకు సిద్ధమవుతున్నదని ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు కేసి బాదుల్లా ఆరోపించారు. మంగళవారం కడప నగరంలోని బళ్లారి రోడ్ అమీన్ పీర్ దర్గా సర్కిల్ వద్ద సిఐఏ బిల్లు సంబంధించిన ప్రతులను ఇన్సాఫ్ ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అజెండాలో భాగంగా ప్రజలను విభజించే,మత భావాలను రెచ్చగొట్టే సిఏఏబిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ముస్లిం మైనార్టీలను ద్వితీయ శ్రేణి పౌరులుగాను ప్రజల హక్కులను హరించే సిఏఏ బిల్లును అందరూ వ్యతిరేకించాలన్నారు. ఎలక్ట్రరోల్ బాండ్లు,ఢిల్లీలో రైతులు చేస్తున్న ఆందోళనను దృష్టి మరల్చేందుకే మళ్లీ తెరపైకి సిఏఏ బిల్లు తీసుకొచ్చిందని ఆరోపించారు. కేరళ రాష్ట్రం తరహాలో ఆంధ్రప్రదేశ్ లో కూడా అధికార, ప్రతిపక్ష పార్టీల న్నీ అమలు చేయమని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేపడుతామని ప్రకటించిన నేపథ్యంలో బిజెపి సర్కార్ సిఏఏ బిల్లు తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గౌస్, నగర ఉపాధ్యక్షులు ఎస్ హుస్సేన్, నాయకులు అల్తాఫ్, జాకీర్, జిలాన్, ఎలక్ట్రికల్ గౌస్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర - రాజంపేట: పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యమని రాజ్యసభ ఎంపీ మేడా రఘునాథరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్, వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 వసంతాలు పూర్తిచేసుకుని 14వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజంపేట పట్టణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం యందు పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరం లాంటివి అనేక సంక్షేమ పథకాలు ద్వారా కులాలకు మతాలకు ప్రాంతాలకు పార్టీల కు అతీతంగా అన్ని రకాల వర్గాల ప్రజలకు అందిస్తున్నాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయ డంక మోగించి రాజంపేట నియోజకవర్గంలో అత్యధిక భారీ మెజార్టీతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనీ గెలిపించుకొని జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోల శ్రీనివాస్ రెడ్డి, సోదరుడు పోలా రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కృష్ణారావు, యాదవ్ జె సి ఎస్ కన్వీనర్ వడ్డే రమణ, మున్సిపల్ కౌన్సిలర్స్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ నాయకులు, మహిళ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులతో జెసి సమావేశం



విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక తహసిల్దార్ కార్యాల యం లో మంగళవారం తహసిల్దార్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అధికారుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప జేసీ గణేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికల్లో అధికారులకు విధి విధానా లను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందే ఎన్నికల పోలింగ్ బూతులు వాటి వివరాలను ఏవైనా సమస్య అర్థకం గా ఉన్నాయా అనే అంశంపై చర్చించారు. ఈ కార్యక్రమం లో స్థానిక రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయసభ విజయవంతం !

భావోద్వేగానికి గురైన 'భూపేష్'- టీడీపీ శ్రేణుల్లో జోష్

అధినేతకు జమ్మలమడుగు విజయం కానుక- చంద్రబాబుకు రుణపడి ఉంటానన్న ఇన్‌ఛార్జి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నియోజకవర్గ కేంద్రమైన జమ్మలమడుగు లో మంగళవారం జరిగిన టీడీపీ ఆత్మీయ సమ్మేళన సభ విజయవంతం కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నిండుకుంది. ఆరు మండలాల నుండి తెదేపా, జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరా వడంతో సభాప్రాంగణం కిక్కిరిసింది. కార్యక్రమా నికి మాజీ శాసనమండలి సభ్యులు దేవగుడి నారాయణరెడ్డి అధ్యక్షత వహించగా ఆయన సోదరులు మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, జయరామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, శివనారాయణ రెడ్డి, రామాంజనేయరెడ్డితో పాటు పార్టీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్‌నాయుడు హాజరయ్యారు. చదిపిరాళ్ల గోపాల్‌రెడ్డి తన ప్రసంగంలో మాటల తూటాలు పేల్చడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించి సభికులను ఉత్తేజపరి చారు. గోపాల్‌రెడ్డి ప్రసంగం ఆద్యంతం వైసీపీ పాలకులపై విరుచుకుపడడం కనిపించింది. నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్‌రెడ్డి ప్రసంగిస్తూ ఓ దశలో భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్న సందర్భంలో సభలో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. తనను నమ్మి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడుకు రుణపడి ఉంటానని చెప్పిన సమయంలో ఆయన భావోద్వేగానికి గురై కళ్లు చెమర్చాయి. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు నడుచు కుందామని భూపేష్ స్పష్టతనిచ్చిన సమయంలో సభ కరతాళ ధ్వనులతో మారుమ్రోగింది. సభకు పెద్ద సంఖ్యలో మహిళలు కూడా హాజరుకావడం గమనార్హం. సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడు తూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని ఇన్ చార్జి భూపేష్‌లో ఉండే సహజసిద్ధమైన ఓర్పు, సహనాలను కార్యకర్తలు కూడా పునికిపుచ్చుకోవాలని పదే పదే చెప్పడం వినిపించింది. సభలో ప్రత్యేకంగా రెండు స్క్రీన్లను ఏర్పాటు చేసి సభికులకు వీక్షించే సౌకర్యం కల్పించారు. సభా ప్రాంగణానికి భూపేష్ చేరుకోగానే కార్యకర్తలు ఆయనతో కరచాలనం చేసేందుకు పోటీలు పడడంతో భూపేష్ అడుగులు ముందుకు పడేందుకు సమయం పట్టింది. తుదకు కార్యకర్తల వద్దకు తానే వస్తున్నానని భూపేష్ చెప్పడంతో పాటు తుదకు గ్యాలరీలకి వెళ్లి కలియతిరుగుతూ అందరినీ పేరు పేరునా ఆప్యాయంగా పలుకరించారు. వక్తలు తమ ప్రసంగాల్లో భూపేష్ విజయం తథ్యమని చెప్పిన ప్రతిసారీ కార్యకర్తల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించింది. మొత్తంగా ఆత్మీయ సమ్మేళన సభ విజయవంతం కావడంతో టీడీపీ, జనసేన శ్రేణులలో జోష్ పెరిగిందని చెప్పవచ్చు. అలాగే గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికగా హల్‌చల్ చేస్తున్న నియోజకవర్గ అభ్యర్థిత్వంపై కొనసాగుతున్న గంద రగోళానికి ఈ సభ తెరదించినట్లు అయిందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని స్వామి వివేకానంద, నలంద పాఠశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై ఎన్‌జిసి మానిటరింగ్ రాష్ట్ర అధికారి ప్రభ అవగాహన కల్పించారు. మంగళవారం ఆయా పాఠశాలలను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరావరణం సమతుల్యంగా ఉన్నప్పుడే మానవాళి మనుగడకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. అంతరించిపోతున్న అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ మొక్కను నాటి వాటి సంరక్షణా బాధ్యత చేపట్టాలన్నారు. కనీసం మూడు లేదా నాలుగు సంవత్సరాలు పాటు వాటిని కంటికి రెప్పలా కాపాడుకుంటే తదనంతరం అవి వృక్షాలుగా అవతరిస్తాయన్నారు. పర్యావరణం పటిష్టంగా ఉంటే ముఖ్యంగా వర్షాలు సమృద్ధిగా వస్తాయన్నారు. తద్వారా రైతులు వివిధ రకాల పంటలను సాగు చేసుకుని వ్యవసాయ ఉత్ప త్తులు పెరిగేందుకు దోహపడతారని ఆమె విశదీకరించారు. అంతే కాకుండా భావితరాలకు చక్కటి ఆహ్లాదకర వాతావరణాన్ని అందించిన వారవుతా రన్నారు. ఎకోక్లబ్ గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఆమె ఉంట ఎన్‌జిసి క్లస్టర్ సూర్యచంద్రారరెడ్డి, ఎంఈఓ-2 రామానాయుడు, ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీఏఏ అమలుపై టీడీపీ, వైసీపీలు సమాధానం చెప్పాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కేంద్రంలోని మతోన్మాద భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అత్యంత ప్రమాదకరమైన పౌరసత్వ సవరణ చట్టం (సి ఏఏ) అమలుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆ పార్టీ తొత్తు పార్టీలు, పొత్తు పార్టీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ లు, ప్రజలకు సమాధానం చెప్పాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీఖాన్ డిమాండ్ చేశారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మత విద్వేషం, మత హింస దేశ విధ్వంసం, ముస్లింల నిర్మూలన అజెండాగా పరిపాలిస్తున్న బిజెపి పార్టీతో అపవిత్ర కలయిక కొన సాగిస్తున్న అధికార వైసీపీ పార్టీ, తెలుగుదేశం, జనసేన పార్టీలు సీఏఏ అమలుపై ప్రధానంగా ముస్లిం మైనార్టీలకు సమాధానం చెప్పాలని కోరారు. కేంద్రంలో బిజెపితో పొత్తు కొనసాగిస్తూ, మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలు, రాష్ట్ర ప్రజానీకాన్ని మోసగిస్తున్న ఈ పార్టీలు వెంటనే సిఏఏ పై తమ వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఓవైపు సుప్రీంకోర్టులో కేసులు పెండింగులో ఉండగా, మరోవైపు బిజెపి ప్రభుత్వం ఈ చట్టాలను అమలు చేయడం కోర్టు ఉల్లంఘన కిందికి వస్తుందన్నారు. కానీ రాజకీ యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల ఓట్లను దండు కుంటున్న అధికార వైసిపి పార్టీ , తెలుగుదేశం, జనసేన పార్టీలు మైనార్టీల పట్ల కపట ప్రేమను వలకబోస్తూ దగా చేస్తున్నాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ నల్ల చట్టాలను రద్దు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలు వైసిపి, తెలుగుదేశం, జనసేన ప్రలోభాలకు గురి కావద్దని కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ చైర్మన్ చిన్న కులాయప్ప, మాజీ కార్పొరేటర్ రహమతుల్లా ఖాన్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్యామలమ్మ, బీసీ నగర అధ్యక్షుడు వేణు గోపాల్, సభ్యుడు సూర్యుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఉద్యోగాలకు జెఎన్‌టియు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఉద్యోగాలకు టీసీఎస్ కంపెనీ వారు నిర్వహించిన ఇంటర్వూలలో ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రమణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సూర్యనారాయణరెడ్డిలు తెలిపారు. వారు మాట్లాడుతూ టీసీఎస్ కంపెనీ వారు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఈసీఈ బ్రాంచికి చెందిన ఒక్కరు చొప్పున మొత్తం 5 మంది ఎంపికయ్యారన్నారు. విద్యార్థుల ఎంపిక కోసం కృషి చేసిన ప్లేస్‌మెంటు అధికారిడాక్టర్ రాధాకృష్ణ, అసిస్టెంటు ట్రైనింగ్ ప్లేస్‌మెంటు అధికారి డాక్టరు సాంబయ్యలను అభినందించారు.

గ్రేడ్-1 మున్సిపాలిటీగా పులివెందుల

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మున్సిపాలిటీ గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1గా అప్‌గ్రేడ్ కావడం సంతోషమని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఓ సమావేశంలో వారు ఈ విషయాన్ని వెల్లడించారు. పట్టణ పరిధిలోని కౌన్సిలర్లు, అధికారులు, ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందించడంతో పులివెందుల మున్సిపాలిటీ గ్రేడ్-1కు చేరిందన్నారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి జగన్‌కు మున్సిపల్ తరుపున వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

కేంద్ర బలగాల కవాతు

విశాలాంధ్ర - కమలాపురం : కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని పెద్ద చెప్పాలి గ్రామంలో వలయ అధికారి సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర బలగాలు ఉదయం ఆరు గంటలకు ప్రాంతాలలో ఆ గ్రామంలోని ఇళ్లను పరిశీలించారు. రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తి ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం కమలాపురం నగరంలోని మూడు రోడ్ల కూడలి నుండి గ్రామ చావిడి వరకు బలగాలతో కవాతు సిఐ రామకృష్ణారెడ్డి ఎస్సై ఋషికేశవరెడ్డి కేంద్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండట్ విజయ్ కుమార్ ఏఎస్ఐలు స్థానిక స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.